తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :52 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం ఆగస్టు 17, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur







## బీజేపీ ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక నేడే!



**న్యూఢిల్లీ,ఆగస్టు 16(తెలుగు-వెలుగు):** ఉప రాష్ట్రపతి పదవికి జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎంపిక ఆదివారం జరిగే అవకాశం ఉంది. నేడు జరిగే ఆ పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో అభ్యర్థిని ఎంపిక చేసి, అభ్యర్థి పేరును సోమవారం ప్రకటించే అవకాశం కనిపిస్తున్నది. ఈ రేసులో కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, గుజరాత్ గవర్నర్ దేవవ్రత్ ఆచార్య ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం.

## అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ




### సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్

### సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్

**వాషింగ్టన్,ఆగస్టు 16(తెలుగు-వెలుగు):** ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం మిగతా2లో...



## క్రమశిక్షణా కమిటీకి రాజగోపాల్ వ్యవహారం: పిసిసి

**హైదరాబాద్,ఆగస్టు 16(తెలుగు-వెలుగు):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం క్రమశిక్షణా కమిటీ చూసుకుంటుందని, ఆయన ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని మునుగోడు మిగతా2లో...

## నేటి నుంచి బీహార్‌లో

# ఓట్ అధికార్ యాత్ర



### లాపతా ఓట్ అంటూ రాహుల్ పోస్ట్

### నిమిషం నిడివితో ఎక్స్‌లో వీడియో

### సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన

**న్యూఢిల్లీ/పాట్నా,ఆగస్టు 16(తెలుగు-వెలుగు):** ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా, ప్రజల ఓటు- హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా మిగతా2లో...

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల



2లో



## నక్సలైట్లు దేశభక్తులెలా అవుతారు: బండి

**హైదరాబాద్,ఆగస్టు 16(తెలుగు-వెలుగు):** నక్సలైట్లే దేశ భక్తులని కొంత మంది అర్బన్ నక్సలైట్లు- చూపే ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. నక్సలైట్లు ఏ దేశానికి భక్తులు?.. నక్సలిజాన్ని అంత మొందించడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం.. నక్సలిజం ఇప్పటి వరకి సాధించినది శూన్యం.. ఛత్తీస్‌గఢ్ లో పేదరిక నిర్మూలన జరిగిందా.. జాతీయ పతాకాన్ని ఎగుర వేసే పరిస్థితి లేదు.. నక్సలైట్లు- తుపాకీ గొట్టం మిగతా2లో...

## భారీ వర్షాల నేపథ్యంలో

# అప్రమత్తం కండి

- వాగులు వంకలు
- పొంగే ప్రమాదం ఉంది
- కలెక్టర్లు క్షేత్రస్థాయికి
- వెళ్లి సమాచారం
- సేకరించాలి
- సహాయ బృందాలతో
- సమన్వయం చేసుకోవాలి



**హైదరాబాద్, 16(తెలుగు-వెలుగు):** భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు మిగతా2లో...

## నేడు భారత్‌కు రానున్న

# శుభాన్షు శుక్లా

### - రేపు ప్రధాని మోడీతో భేటీ



**న్యూఢిల్లీ,ఆగస్టు 16(తెలుగు-వెలుగు):**భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. నేడు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, ఆక్సియం-4 మిషన్ ద్వారా శుభాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తన పోస్టులో రాసుకొచ్చారు. ఆగస్టు 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు- పేర్కొన్నాయి. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా బృందం ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు శుక్లా చీఫ్ పైలట్‌గా వ్యవహరించారు. ఐఎస్ఎస్‌లో 18 రోజుల పాటూ గడిపిన ఆయన 60కిపైగా మిగతా2లో...




2లో

## రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఇసి

## వర్ష నష్టాలు జరక్కుండా

# చూడండి



2లో

## పోలవరంను కూలవరం

# అనగలరా?

- అక్కడో నీతి..ఇక్కడో నీతా
- కాళేశ్వరంను ఎందుకు రిపేర్ చేయరు
- బిజెపి, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ కెటిఆర్



**హైదరాబాద్,ఆగస్టు 16(తెలుగు-వెలుగు):** కాళేశ్వ రం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పలు ప్రశ్నలు సంధించా రు. ఎన్నికల వేళ అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై విమర్శలు చేస్తున్నారు. 24 గంటల్లో భాజపా నేతలు ఎన్డీఎస్ఏను దించి భారత రాష్ట్ర సమితిపై బురదజల్లారు. కొట్టుకుపో యిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై భాజపా నేతలు మౌనంగా ఉన్నారు. పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. మేడిగడ్డలో 2 పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరాన్ని కూలవరం అనే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు.జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు మిగతా2లో...

ఆదివారం, 17 ఆగస్టు 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్దాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు- చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా..వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణి ంచాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమే..! వీరి భేటీ- సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు-చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.

# నేటి నుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు- అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు. ఆయన శనివారం పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీహార్‌లో ఓటు- అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొంటారు. ఆర్‌జెడితోపాటు- ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీలైన వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొనున్నారని ఆయన అన్నారు.బీహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు-' అనే -టైటిల్‌తో వీడియోను ఎక్స్‌లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి తన ఓటు- చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు- చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు- కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియా ముగుస్తుంది. దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు- చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే అని పేర్కొన్నారు.వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామ న్నారు. ఓట్ల చోరీ అనేది 'దూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు- గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్‌కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది.

# నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. శుభాన్షు బృందం జులై 15న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. ఇక అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ- -11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు- ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన తొలి భారతీయుడు కూడా ఇతనే కావడం విశేషం.

# క్రమశిక్షణా కమిటీకి రాజగోపాల్ వ్యవహారం: పిసిసి

(మొదటి పేజీ తరువాయి)

నియోజక వర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించామని, రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలియజేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో త్వరలో స్పష్టత వస్తుందని, మార్వాడీలు మనలో ఒకరని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ ప్రాజెక్టుల గురించి టిడిపి ఆలోచించడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం నుంచి టిడిపి బయటికి రావాల ని అన్నారు. అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతో ందని మండిపడ్డారు. తమ వాట కోసం.. తాము కొట్లాడితే మీకు వ్యతిరేకం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఆంధ్రా నీటి పంపకాల్లో బిజెపి నష్టం కలిగిస్తోందని అద్దంకి దయాకర్ విమర్శించారు.

# నక్సలైట్లు దేశభక్తులెలా అవుతారు: బండి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా సాధించినది ఏమిటి? అని ప్రశించారు. భద్రతా, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. అయితే, భారతదేశంలో నక్సలిజం నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం సక్సెస్ అయ్యింది అని కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ నక్సల్స్ తో చర్చలు జరుపాలని కోరారు.. అపరేషన్ కాగార్ ఆపాలని కోరారు.. రేవంత్ రెడ్డికి నక్సలిజంపై ద్వంద విధానం ఉంది.. రాష్ట్రంలో నక్సలైట్స్ పై నిషేధం విధించారు.. కేంద్రం మాత్రం చర్చలు జరపాలని అంటారు అని ఎద్దేవా చేశారు.

# పాక్ వరద మృతులు 321కి చేరిక

**లాహోర్,ఆగస్టు 16(తెలుగు-వెలుగు):** పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ల్లోని పలు ప్రాంతాల్లో వరదలకు మృతి చెందిన వారి సంఖ్య 321కు చేరుకుంది. ఈ విషయాన్నిఅక్కడి అధికారులు వెల్లడించారు. గల్లంతయిన వారి కోసం గాలిస్తున్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా రెండు రోజుల్లోనే 321 మంది మరణించినట్లు- అధికారులు వెల్లడించారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది చనిపోయినట్లు- ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం పేర్కొంది. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో భారీ విధ్వంసం చోటు-చేసుకుంది.

# రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఇసి

**• మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే ఛాన్స్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 16(తెలుగు-వెలుగు):** రాహుల్ విమర్శలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధం అవుతోంది. కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయ ంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు- సమాచారం. బిహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటు- అధికా ర యాత్ర'ను ప్రారంభించనున్న రోజే ఈ సమావేశం




ఏర్పాటుకు ముందుకు రావడం గమనార్హం. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప.. ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారి కంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదు. ఆదివారం నిర్వహించనున్న మీడియా సమావేశం వెనుక అసలు కారణాన్ని వెల్లడించన ప్పటికీ.. కొంతకాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు తెలిపారు. ప్రతిపక్షాలు 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగిం చడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది.బిహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ, ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నా యి. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్లు- చోరీకి గురయ్యాయని రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించారు. కర్ణాటకలోని ఒక్క మహాదేవపురలోనే లక్ష ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఈ ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరింది. లేనిపక్షంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నడుమే కీలక సమావేశానికి సిద్ధమైనట్లు- తెలుస్తోంది.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి

(మొదటి పేజీ తరువాయి)

నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించా మని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకు ంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు- చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటు-వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటు-లో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం,పశునష్టం చోటుచేసు కోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# పోలవరంను కూలవరం అనగలరా?

(మొదటి పేజీ తరువాయి)

పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు 'పోలవరంను.. కూలవరం' అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు. తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అని ప్రశ్నించారు. ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేకపోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర్ఖత్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయా ఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరిపాలైనా, ఇటు- తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ అడ్రస్ లేదు. పంజాబ్‌నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాల రాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**• సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల**



**హైదరాబాద్,ఆగస్టు 16(తెలుగు-వెలుగు):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అభ్యర్థి ముఖ్యం కాదని, అది పార్టీ చూసుకుంటుందని అన్నారు. మనమంతా ఐక్యంగా పోరాడి కాంగ్రెస్ సత్తా చాటాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్‌లో నేతలంతా ఐక్యంగా పని చేయాలని, అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ బూత్ కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు- చేసుకోవాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బూత్‌ల వారీగా డివిజన్‌లో ఉన్న 46 బూత్‌ల పరిధిలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అవుతుందన్నారు. తామంతా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అజారుద్దీన్ సహా స్థానిక నేతలు పాల్గొన్నారు.

# వర్ష నష్టాలు జరక్కుండా చూడండి

**కల్వర్టుల, కాజ్‌వేల వద్ద అప్రమత్తం**

**ఆర్ అండ్ బి అధికారులకు సూచన**

**అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్,ఆగస్టు 16(తెలుగు-వెలుగు):** తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్‌అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 629 కిలో మీటర్ల రోడ్డు దెబ్బతిన్నట్లు- అధికారులు నివేదిక ఇచ్చినట్లు- చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు- పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో



మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు- మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు- పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు- చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు- వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్ల రోడ్డును ప్రభుత్వం మూసివేసిందని తెలిపారు. మొత్తంగా 147 చోట్లలో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు- వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అవసరమైతే తప్ప రావొద్దని మంత్రి సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు కల్వర్టులు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద ఇంజినీర్లు విధిగా తరచూ క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. అందుకు పోలీస్, విద్యుత్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖల విభాగాలతో ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, క్షేత్ర స్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.

## సుపరిపాలనకు మారుపేరు వాజ్ పేయ్



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** సుపరిపాలనకు మారు పేరు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ అని విలువలతో కూడిన రాజకీయాలు చేశారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కొనియాడారు. శనివారం అనపర్తి మండలం రామవరం లో ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే నల్లమిల్లి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ నైపుణ్యం, విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహా నేత వాజ్ పేయ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల బిజెపి అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు బుల్లి రెడ్డి, తాడి గంగిరెడ్డి, కూటమి నేతలు రావాడ నాగు, సర్పంచులు గొల్లు హేమ తులసి, గిరడా గంగాభవాని పాల్గొన్నారు.

## బాల రాజేశ్వరి పీఠంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుక



**తెలుగు-వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శ్రీ బాల రాజేశ్వరి పీఠంలో కృష్ణాష్టమి వేడుక ఘనంగా నిర్వహించారు.శనివారం ప్రత్యేక పూజలు,అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. అనంతరం బృందావనం తలపించే రీతిలో మొక్కలు, పువ్వుల తోరణాలు, అల్లికలతో నెమలిపించాలతో పలు కృష్ణుడి విగ్రహాలతో గీతా మకరందం భగవద్గీత పుస్తకాలతో అందంగా అలంకరించారు.తదనంతరం భక్తులకు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి సురేష్ శర్మ కృష్ణాష్టమి ప్రాముఖ్యతను వివరించారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన రావు దంపతులు, దుర్గా మహాలక్ష్మి, రెడ్డి సతీష్, నల్లమిల్లి వీర్రెడ్డి పలువురు స్కూల్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఇరిగేషన్ కార్యాలయంలో ఎగిరిన జెండా




**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 16:** జహీరాబాద్ ఇరిగేషన్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం శుక్రవారం నాడు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి. విజయకుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర సముపార్జన కోసం త్యాగం చేసిన వీరులను స్మరించుకుంటూ తమ భావాలను వ్యక్తికరించారు. ఈ కార్యక్రమం లో డి ఇ ఇ లు రాజ్యలక్ష్మి, జనార్దన్ రావు, భార్గవి, ఏ ఇ ఇ లు వెంకన్న, అంజయ్య, దీపిక, సాయికృష్ణ, శ్రీలత, తేజశ్రీ, కార్తికేయ, అలేఖ్య, జానకిరామ్, శ్రీనివాస్, రవీందర్, పాండు, జగన్నాథ్, లలిత, అయూబ్, డి బి సెక్షన్ నుండి చందన, లావణ్య, ఏ బి సెక్షన్ నుండి వెంకటరెడ్డి, అనిల్ కుమార్, గిరిప్రసాద్, విజయ్, శంకరయ్య, గంగాధర్,తులసి,రామారావు, శంకర్, శివరాజ్, వర్క్ ఇన్స్పెక్టర్ లు రఘు, జహీర్, నవాజ్, ప్రసాద్, నర్సిములు సహాయకులు వాసిమ్ అలీ, దయాకర్, ప్రవీణ్, మోహన్, సుశీల, యాస్మిన్, అంజన్న, చోటు, కుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో పర్యటిస్తూ చెత్త సేకరణకు ఎంఎస్ఎన్ రెడ్డి కృషి





**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు అనేది ప్రతి ఒక్కరూ చెప్పేదే.చెప్పడం సులభం, చేయడం కష్టం అనేది నగ్న సత్యం.కానీ అక్షరాల తాను పని చేయడమే కాకుండా సిబ్బందితో పని చేయించి చూపిస్తున్న అధికారి పెదపూడి మండల డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి.డిప్యూటి ఎంపీడీవో ఒకపక్క ఆఫీసులో విధులు నిర్వహిస్తూనే రోజుకో గ్రామంలో ఉదయాన్నే పర్యటిస్తూ పొడి,తడి చెత్త వేర్వేరు గా సేకరించే విధంగా చర్యలు చేపట్టడమే కాకుండా దగ్గరుండి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతోందో లేదో పర్యవేక్షించడం పట్ల ఆయన పని తీరును ప్రజాప్రతినిధులు,ప్రజలు ప్రశంసిస్తున్నారు. అలుపెరగకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా శనివారం కూడా డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ మండలంలోని పెద్దాడ పంచాయతీలో పొడి చెత్త సేకరించి షెడ్డు కు తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా పెదపూడి పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్ లో తవ్వించిన కచ్చా డ్రైన్ సిల్క్ ట్రాక్టర్ పై తరలించే విధంగా డిప్యూటీ ఎంపీడీవో తగిన చర్యలు చేపట్టడం విశేషం.

## బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఇంటికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకున్న మాజీ అనుచరుడు చందు నాయక్**

**సుమిత్రా, చందు నాయక్ దంపతులను సన్మానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ6 వార్డ్ టీచర్స్ కాలనీలో కాలనీలో సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ సర్పంచ్ సుమిత్ర చందు నాయక్ తన సగృహానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ని ఆహ్వానించి తేనేటి విందు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సుమిత్ర చంద్రనాయక్ దంపతులు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులు తీసుకోగా ఆయన ప్రత్యేకంగా ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యేను చందు నాయక్ దంపతులు సన్మానించగా అదేవిధంగా ఎమ్మెల్యే సైతం వారిని సన్మానించారు. రాజకీయాలు వేరు, సాన్నిహిత్యం వేరని తన రాజకీయ అభివృద్ధికి చందు నాయక్ కూడా ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేసుకున్నారు

## సమస్యలు విన్నారు.. పరిష్కరించారు..!

**ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను అభినందించిన కాలనీవాసులు**

**రోడ్డు పనులతో పాటు విద్యుత్ ట్రాన్స్ఫారంలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఆయా కాలనీ వాసులు**






రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో 9 వార్డులో ఇటీవల షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బీరప్ప కాలనీ, జి హెచ్ ఆర్ కాలనీ, కిషన్ నగర్ రోడ్డులో స్వీయ పర్యటనలో భాగంగా కాలనీ వాసులు సమస్యలు తెలుసుకున్న సంగతి విధితమే. కాలనీ వాసులు సమస్యలు పరిష్కరించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఈ మూడు కాలనీలలో టాన్స్ ఫార్మర్లను ప్రారంభించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 6 వార్డులో సాయిబాబా కాలనీ, టీచర్ కాలనీ లో పర్యటన చేసిన కాలనీ వాసులు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తర్వలో మీ సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి కృష్ణ రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, శ్రీశైలం గౌడ్,కొప్పునూరి ప్రవీణ్, రజిత ముబారక్ అలీ ఖాన్, మాధువలు యాదవ్, రాజు నాయక్, నీరటి వాసు,ఖదీర్, రవితేజ, ఇసాక్, కృష రెడ్డి,రామన్ తేజ, శ్రీకాంత్ ,శ్రీను నాయక్, ప్రవణ్, కిరణ్,గంగమోని సత్తయ్య, సుదర్శన్,మంగ అశోక్, ప్రదీప్,శివ వెంకన్న బాబు, చందయ్యశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## షాద్ నగర్ మున్సిపల్ పీఠాన్ని బీసీలకే ఇవ్వాలి ఇచ్చి తీరాల్సిందే

**● జాతీయ బీసీ సేన జిల్లేడు చౌదరిగూడా మండల్ మహిళ అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ డిమాండ్**




షాద్ నగర్ మున్సిపల్ పీఠాన్ని బీసీలకే ఇవ్వాలనీ జాతీయ బీసీ సేన జిల్లేడు చౌదరిగూడా మండల్ మహిళ అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు గ్రంథాలయ సంస్థ చైర్మన్ లను ఓసీలకు ఇచ్చారనీ ఇప్పుడు మున్సిపల్ చైర్మన్ విషయంలో మాత్రం బీసీలకే అవకాశం ఇవ్వాలనీ ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని 42% బీసీలకే రిజర్వేషన్ ప్రాథమికత ఇచ్చిందని దీని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ పీఠాన్ని సైతం బీసీలకు అప్పుజెప్పాలని బడుగు బలహీన వర్గాలకు రాజకీయ సముచిత న్యాయం చేయాలని అన్నారు గతంలో రెండు సార్లు రిజర్వేషన్ జనరల్ కు వచ్చిన బీసీలకే ప్రాధాన్యత ఇచ్చిన ప్రధాన పార్టీలు ఇప్పుడు ఉన్న ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కోసం ముందుకు వచ్చినప్పుడు కచ్చితంగా మళ్లీ బీసీలకే మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ప్రకటించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాను అలాగే ఈ మునిసిపల్ పీఠాన్ని లేడీస్ కోటా కింద కేటాయించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాను ఎందుకంటే మునుపెన్నడు మన షాద్ నగర్ మునిసిపాలిటీ పీఠం మహిళలకు కేటాయించడం జరగలేదు ఇప్పుడు ఈ 42% బీసీ బిల్లు అమలు వల్ల నైనా మహిళలకు రాజకీయపరంగా పెద్దపీట వేయటం ఎంతైనా అవసరం అని అన్నారు..

## వెంకన్న దీవెనలు వెన్నంటి ఉండాలి..

**ఆలయ అభివృద్ధికి మాజీ జడ్పిటిసి సాయి కృష్ణ సాయం..**

**రూ.1,00,111 విరాళం అందజేత**

**మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అభినందన..**



వెంకన్న దీవెనలు అందరి పైన ఉండాలని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతో ముందుకు నడిచి ఆలయాల అభివృద్ధికి సహకరించాలని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు పిలుపునిచ్చారు. ఫరూక్ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం మాజీ జెడ్పిటిసి సాయికృష్ణ రూ. 1,00,111 విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని మాజీ ఎమ్మెల్యే కు అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి తమ సహకారాన్ని అందిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. మాజీ జడ్పిటిసి సాయికృష్ణ మాట్లాడుతూ ఒకప్పుడు అభివృద్ధి లేక వెలవెల బోయిన ఈ ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, ఒగ్గు కిషోర్, సాయిశ్వర్ రెడ్డి పాల్గొన్నారు..


## "బాలరాజా" మజాకా..!

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు "బాలరాజు గౌడ్" కు ఆల్ ది బెస్ట్ చెప్పిన డాక్టర్ మల్లురవి**

**షాద్ నగర్‌కు ఎంపీ డాక్టర్ మల్లు రవి రాక**



షాద్ నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాతి బాలరాజు గౌడ్ నూతనంగా ప్రారంభించిన ప్రాంతీయ కార్యాలయాన్ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లురవి సందర్శించారు. మల్లు రవి అనుచరుడిగా శిష్యుడిగా పేరుపొందిన మధురపురం బాలరాజ్ గౌడ్ కు డాక్టర్ మల్లు రవి ఆల్ ది బెస్ట్ చెప్పారు. రాజకీయంగా మంచి పేరు పట్టణతలు సాధించాలని పార్టీ నాయకుల ఆశీస్సులతో పాటు తన ఆశీస్సులు ఎల్లవేళలా సంపూర్ణంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లురవిని షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మరో సీనియర్ నాయకుడు పొగాకు ప్రకాష్, గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్, మైనార్టీ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం, యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్, తుపాకుల శేఖర్, అలీం తదితరులు పెద్ద ఎత్తున మల్లురవిని సన్మానించారు. స్థానిక నాయకుడు బాలరాజు గౌడ్ ఆహ్వానం మేరకు డాక్టర్ మల్లు రవి కార్యాలయ ప్రారంభోత్సవానికి ముందు రోజు ఆ తర్వాత కూడా ప్రారంభోత్సవానికి రావడం పట్ల ఆయన అనుచరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరి బాలరాజా.. మజాకా



# అన్నమయ్య భావనవాహిని సంస్థ వారి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

**• అన్నమయ్యపురం ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు**

**• శ్రీ వెంకటేశ్వర శశి కళానికేతన్ శిష్యుల నృత్యావిష్కరణ**




**అన్నమయ్యపురం, ఆగస్టు 16:** శ్రీకృష్ణాష్టమి సందర్భంగా అన్నమయ్యపురం ఆలయంలో భక్తి, ఆనందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గురువు డా. హేమ వనసర్ల గారి శిష్యులు సమర్పించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా విద్యార్థులు "గోదా కల్యాణం," "ముద్దుగారె యశోద" వంటి భక్తిరసభరిత కృతులను నృత్యరూపకంగా ఆవిష్కరించారు. అనూష, శ్రీ దర్శిని, మనస్వి, శృతి, వరేన్య, కీర్తన, ధన్విత, భార్గవి తదితరులు ప్రదర్శనలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం అనంతరం ప్రముఖ పండితురాలు, గాయకురాలు డా. శోభారాజు విద్యార్థుల ప్రతిభను అభినందించి, వారందరికీ శ్రీకృష్ణుని దీవెనలు లభించాలని ఆశీర్వదించారు. భక్తులు, కళాభిమానులు ఈ నృత్యావిష్కరణలను వీక్షించి ఆనందించారు. కృష్ణాష్టమి ఉత్సవోత్సాహాన్ని మరింత పెంచారు.

# 30 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఇలాంటి కమిట్మెంట్ ఉన్న ఎమ్మెల్యేను చూడలేదు...

**• సీనియర్ నాయకులు పులిమామిడి శ్రీశైలం గౌడ్ • గత నెలలో 6వ వార్డు అభివృద్ధికి టీఎంసీ నిధులు 3కోట్ల 60లక్షలు. • నేడు మరో 4 కోట్లు ప్రకటించిన ఎమ్మెల్యే శంకర్**

**• హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు..**




30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నానని, తెలుగుదేశం, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో పని చేశాను కానీ అభివృద్ధి పనుల విషయంలో వెంటపడి పని చేయిస్తున్న ఇలాంటి నాయకుడిని ఇప్పటివరకు చూడలేదని సీనియర్ నాయకులు శ్రీశైలం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కొనియాడారు. షాద్ నగర్ పట్టణంలోని 6వ వార్డులోని సాయిబాబా కాలనీ, టీచర్స్ కాలనీ, బృందావన్ కాలనీలలో శనివారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక శ్రీశైలం తదితర కాంగ్రెస్ నేతలు కాలినడకన పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వార్డులో సమస్యలకు గాను మరో నాలుగు కోట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక సీనియర్ నాయకులు శ్రీశైలం మాట్లాడుతూ... షాద్నగర్ మున్సిపల్ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిరంతరం కృషి చేస్తున్నారని, వార్డులో అభివృద్ధి కోసం కాలనీలో ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. అభివృద్ధి పనుల విషయమై స్థానిక నేతలకు, అధికారులకు ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తూ పనులు చేయిస్తారు అని ఆయన పేర్కొన్నారు. 6వ వార్డుకు సంబంధించి టీఎంసీ నిధుల నుంచి ఇప్పటికే 3 కోట్ల 60లక్షలు మంజూరు చేయడం జరిగిందని, నేడు మరో నాలుగు కోట్ల పనులు చేయడానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. అవసరమైన చోట మొదటగా పనులు చేపట్టి విడుతల వారీగా వార్డులోని అన్ని కాలనీలను అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం సహకరిస్తున్న ఎమ్మెల్యేకు కాలనీవాసుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. 4 కోట్లతో జరిగే అభివృద్ధి పనులు ఇవే... నలమోని ని శంకరయ్య ఇంటి నుంచి అయ్యగారు ఇంటి సీసీ రోడ్డు నిర్మాణం అర్జునయ్య ప్లాట్ నుంచి నలమోని శంకరయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు సేవలల్ గుడి నుంచి లైన్ మెన్ ప్రతాప్ రెడ్డి ఇంటి వరకు సిద్ధార్థ ఇంటి నుంచి రైల్వే ట్రాక్ వరకు ఆంధ్ర శీను ఇంటి నుంచి నలమోని శంకరయ్య ఇంటి వరకు, ఏ డి రాంసింగ్ ఇంటి నుండి పోలీస్ సురేష్ ఇంటి వరకు, సాయికృష్ణ హోటల్ వెనుక రోడ్, సాయిరాం ఫంక్షన్ హాల్ రోడ్ ఇవే కాక సాయిబాబా గుడి కింది నుంచి మరో రెండు లైన్ల సీసీ రోడ్ల నిర్మాణాలు. అదేవిధంగా ఆయా కాలనీల్లో నెలకొన్న అంతర్గత డ్రైనేజీ, వీధి దీపాలు తదితర పనులకు ఈ నిధులను వినియోగించనున్నట్లు శ్రీశైలం గౌడ్ వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో కాలనీవాసులు, మహిళలు అధికారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాయకుడు శ్రీకృష్ణుడు

**• బర్దిపూర్ ఆశ్రమం పీఠాధిపతులు • వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు**





**జహీరాబాద్/తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 16:** విశ్వానికి మార్గదర్శకుడైన శ్రీకృష్ణుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, భగవద్గీతను అనుసరించాలని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్య శిఖామణి అవధూత గిరి, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. శనివారం శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని అష్ట శైలి సప్త ఋషుల గో శ్రీ కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం శంఖనాదం, ఘంటానాదం, అచ్యుతాది దేవతలకు ఆహ్వానం, పంచామృత అభిషేకం, ఆలంకార సేవ, పారాయణ - శాస్త్రోపచారం, మహా మంగళహారతి, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ అవధూత గిరి, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ లు భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. సమాజం సత్యం, ధర్మాన్ని అనుసరించే మార్గంలో సాగేందుకు శ్రీకృష్ణుని బోధనలు ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని విడిచిపెట్టి ప్రజాహిత మార్గంలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఆశ్రమంలో శ్రావణ మాస పూజలు కొనసాగుతున్నాయి.


# కూకట్పల్లిలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు...

**• ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. బాలనగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం వేడుకలను ప్రారంభించారు. చిన్నారుల శ్రీకృష్ణ వేషధారణలో కోలాటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. నిర్వాహకులు యాదవ సంఘం నాయకులు నాగరాజ్ ,తిరుపతి ,మధు ,సత్యం, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివా చౌదరి, కామినేని వాసు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకుడు ములుగు భీమ్రావు మాతృమూర్తి లలిత సంవత్సరీక కార్యక్రమం...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాంగ్రెస్ పార్టీ నాయకుడు సీనియర్ నాయకుడు ములుగు భీమ్రావు మాతృమూర్తి లలిత సంవత్సరీక కార్యక్రమం శనివారం పాపారాయుడు నగర్ లోని ఆయన నివాసంలో జరిగింది. టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లలిత ఫోటోకు రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, దేశాల్ , లక్ష్మయ్య, సంజీవరావు ,శివా చౌదరి, శ్రావణ్ ,కామినేని వాసు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో పర్యటించిన ఎమ్మెల్యే జారె





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం చంద్రుగొండలో పర్యటించి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన బాధితులకు ఈ సహాయం ప్రభుత్వం నుంచి అందించబడిరదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెండాలపాడు గ్రామంలో పర్యటించి పూర్తికాబడ్డ ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించనున్నారని ఈ పర్యటనకు సంబంధించి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు ఇతర ఉన్నతాధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్థులకు అవసరమైన సూచనలు చేశారని అన్నారు. అలాగే ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు పొంది పోడు సాగు చేస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 90 శాతం రాయితీతో ప్రత్యేక రుణాలను త్వరలో మంజూరు చేయనుందని ఈ అవకాశాన్ని ఎంపిక కాబడ్డ గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న ప్రతి పోడు రైతు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి: ఎమ్మెల్యే నల్లమిల్లి

**శకుని మామకు మరోసారి సత్కారమంటూ ఎమ్మెల్యే హెచ్చరిక**





**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమంతో పాటు గాడి తప్పిన రాష్ట్ర అభివృద్ధిని తిరిగి పట్టాలెక్కిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావిస్తూ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం అన్నదాత సుఖీభవ పథకం లో భాగంగా రైతుల అకౌంట్స్ లో నగదు పడిన సందర్భంగా రైతులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సుమారు 300 ట్రాక్టర్లతో కొమరిపాలెం నుండి అనపర్తి గాంధీ బొమ్మ సెంటర్ వరకు వయా బలభద్రపురం మీదుగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒక్కొక్క హామీ నెరవేర్చుకుంటూ మీకు వెళుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు. అధికారంలోకి వచ్చిన 15 రోజులకే వృద్ధాప్య, వికలాంగ పింఛన్లు పెంచి ప్రతినెల లబ్ధిదారులకు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకుందని తెలిపారు. ఏడాది కాలంలో అనపర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని మీరు కెనాల్ రోడ్డు ని నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసిందని ఎమ్మెల్యే నల్లమిల్లి వివరించారు. శకుని మామకు ఒకసారి సత్కారం జరిగినప్పటికీ ఇంకా బుద్ధి రాలేదని ఇంకా స్క్రిప్ట్ అందిస్తూనే ఉన్నాడంటూ తొందర్లోనే మళ్లీ సత్కారం జరగనుందని ఎమ్మెల్యే ప్రత్యక్షంగా హెచ్చరించడం విశేషం. ఇప్పటికే కొంతమందికి సత్కారం పూర్తయిందని ఇంకా కొంతమంది వంతు ఉందని ఒక్కొక్కరు వంతు వరుసగా వస్తుందని అందరి అకౌంట్లో ఒక క్రమ పద్ధతిలో సెటిల్ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి ఘాటుగా హెచ్చరించారు. ఇంకా పలు విషయాలు ప్రస్తావించి అనేక ఆరోపణలు విమర్శలు ఎమ్మెల్యే చేశారు. అనంతరం ట్రాక్టర్లతో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రైతులందరికీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఏ.ఎస్ రాజు నగర్ కాలనీలోని కమిటీ హాల్ గ్రౌండ్ లో ఇష్టాలైఫ్ సురేష్ గోమాత వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో గోవుల ప్రదర్శన, పిల్లలు శ్రీ కృష్ణుడు, గోపికలు, రాధ యశోద వేషధారణలలో అలారిస్టు ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, పిల్లలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అధికారుల వేధింపులు ఆపాలి:న్యూడెమోక్రసీ



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** మండలంలోని పోడు సాగుదారలపై పారెస్టువారి వేదింపులను ఆపాలని సిపిఐఎంఎల్ మాస్లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోకినపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని దిబ్బగూడెం పంచాయతీ శివారు దురదపాడు గ్రామ ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములను కందకాలు తీసి సాగు చేసుకునేందుకు వీలు లేకుండా ఆటంకపరచటాన్ని ఆయన తీవ్రంగా ఖండిరచారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నా పోడు భూములను అడ్డుకోవడం బాధాకరమని వెంటనే అటీ అధికారులు ఈ చర్యలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య సంఘం మండల అధ్యక్షుడు తండా ముత్యాలు, ప్రగతిశీల యువజన సంఘం మండల కార్యదర్శి కుంజార్జున్, లోకల్ నాయకులు కోరం కన్నయ్య, పాయం పోతురాజు, సున్నం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణులు కాదు భలే కృష్ణులు..

● అలరించిన కృష్ణయ్యలు, గోపమ్మలు..

● షాద్ నగర్ బాలగోపకుల సమితి ఆధ్వర్యంలో సందడిగా కార్యక్రమం.. ● ఏటా నిర్వహిస్తున్న బిజేపీ నేత శ్రీవర్ధన్ రెడ్డి ● ముఖ్య అతిథులుగా అందె బాబయ్య, డాక్టర్ చందూలాల్ రాథోడ్, డాక్టర్ అనురాగ్ రెడ్డి ● చిన్నారులకు బహుమతుల ప్రధానం











**షాద్ నగర్ :** చక్కనైన పంచ కట్టు కట్టి.. తలపై కిరీటం పెట్టి.. చేతిలో వేణువుతో అలరించే కృష్ణయ్యలు.. చూడ చక్కని పరికిణీలలో, సంప్రదాయం ఉట్టిపడేలా చిన్నారి గోపమ్మలు అలరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేళ భక్తులకు ఆనందాన్ని పంచారు. బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న బాలగోకుల సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ వేషధారణ పోటీలను శనివారం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర నాయకుడు అందే బాబయ్య, డాక్టర్ చందులాల్ రాథోడ్, డాక్టర్ అనురాగ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో కళాకారులు టీవీ రంగయ్య, నీరజ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. తమ వేషధారణలతో అలరించిన చిన్నారులకు బహుమతులు పంపిణీ చేశారు. మరోవైపు తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో చూసి ఆనందించారు. **యశోదమ్మలా ప్రేమతో.. క్రమశిక్షణతో..** ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్యక్రమ నిర్వాహకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణను చిన్నతనంలో తల్లి యశోద పెంచినట్లు ప్రేమతో పెంచాలని, అదేవిధంగా తప్పు చేసినప్పుడు క్రమశిక్షణతో ముందుకు నడపాలని అన్నారు. పిల్లలకు మంచి చెడు చిన్నతనం నుంచే బోధించి వారిని క్రమమైన మార్గంలో పెట్టాలన్నారు. ప్రతి తల్లి తమ పిల్లలను ధర్మ పరిరక్షణకు పాటుపడేలా చక్కని ఆధ్యాత్మిక పురాణ ఇతిహాసాల కథలు చెప్పి ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. శ్రీకృష్ణ పరమాత్ముడు తల్లి అలా పెంచడం వల్లనే ఆ రోజున న్యాయం ధర్మం వైపు నిలబడి భారతంలో పాండవులకు విజయాన్ని అందజేశాడని, ఇలాంటి విషయాలు పిల్లలకు చెప్పాలని కోరారు. మరో నేత అందే బాబయ్య మాట్లాడుతూ.. ధర్మరక్షణ కోసం చిన్నతనం నుండి చిన్నారులను మానసికంగా సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సోదరుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి చిన్నారులకు బాల గోకుల సమితి ద్వారా గతం మూడేళ్లుగా శ్రీకృష్ణుడి వేషధారణ పోటీలు పెట్టి వారిని ఆధ్యాత్మికంగా ధర్మం వైపు నడిచే విధంగా చిన్నప్పటినుండే కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రోత్సహించడం గొప్ప విషయం అని అభినందించారు. డాక్టర్ చందులాల్ మాట్లాడుతూ పిల్లలను ఆరోగ్యంగా పెంచాలని, చిన్నప్పటినుంచి మత్తుపదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి చెప్పి వాటికి దూరంగా ఉంచాలని సూచించారు. మొక్కై వంగనిది మానై వంగదని చిన్నతనంలో పిల్లలను నిర్లక్ష్యం చేస్తే ఆ తర్వాత పరిణామాలు అనుభవించవలసి వస్తుందని పేర్కొన్నారు. డాక్టర్ అనురాగ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు పాలు ,వెన్న, నెయ్యి ఇలాంటివి తాగించడం వల్లనే ఆరోగ్యంగా ఉన్నాడని, ఇది పోషకాహారానికి ఉండే ప్రాధాన్యతను చెప్తుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు పాలు వెన్న లాంటి పోషకాహారాల గురించి వాటి ప్రాధాన్య గురించి వివరించి తినిపించాలని, నేటి నాసిరకం ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. **విద్యార్థులకు బహుమతులు..** ఈ సందర్భంగా కృష్ణుడు, గోపమ్మల వేషధారణలతో అలరించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. శ్రీకృష్ణ వేషధారణలో ప్రథమ బహుమతికి అద్విత్, ద్వితీయ బహుమతికి వైష్ణవ్ రెడ్డి, తృతీయ బహుమతికి రాదేష్ ఎంపిక కాగా, గోపికల విభాగంలో ప్రథమ బహుమతికి అక్షర, ద్వితీయ బహుమతికి దీవిక్ష, తృతీయ బహుమతికి చరిత్ర ఎంపికయ్యారు. వీరికి నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అందే బాబయ్య, డాక్టర్ చందులాల్ రాథోడ్ డాక్టర్ అనురాగ్ రెడ్డి బిజెపి నాయకులు వెంకటేష్ గుప్తా న్యాయనేతలు టివి రంగయ్య నీరజ డాక్టర్ విజయకుమార్ బాల గోకుల సమితి సభ్యులు స్వాతి రెడ్డి మల్చాల మురళి వంశీకృష్ణ అశోక్ విజయ్ గజ్జల ప్రవీణ్ బోయ కురుమయ్య చెట్ల వెంకటేష్ మఠం రుషికేష్ సాయి గుడాల రమేష్ స్వాతి స్వప్న కీర్తి రాము భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదురే మనకు లేదు.. మనల్ని ఎవరూ ఆపలేరు..!



● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం ● బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను మట్టికరిస్తామని శంకర్ శపదం ● మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డిల వ్యూహంతో గెలుపు ● కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నోళ్లకు అండగా నిలబడతాం ● షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ● షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



షాద్ నగర్ నియోజకవర్గంలో ఎదురే మనకు లేదు.. మనల్ని ఎవరూ ఆపలేరు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ విజయం సాధిద్దాం.. షాద్ నగర్ కోటపై గెలుపు జెండా ఎగురవేద్దాం అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని బైపాస్ జాతీయ రహదారి సమీపంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాతి బాలరాజ్ గౌడ్ నూతనంగా ప్రారంభించిన కార్యాలయంలో నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాది జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, ఆయా మడల పార్టీల అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజు, వీరేశం, హరినాథ్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, చంద్రశేఖర్, పురుషోత్తం రెడ్డి, భార్గవ్ కుమార్ రెడ్డి తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో అంతట కాంగ్రెస్ విజయదూగి మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో బలంగా ఉందని కాంగ్రెస్ శ్రేణులు విజయం కోసం ఆరటంగా ఉన్నారని గత 10 సంవత్సరాలు ఎన్నో వయ ప్రయాసలకు కూర్చి కష్టాలకు అక్రమ కేసులకు గురై కసి మీద ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాంగ్రెస్ కార్యకర్తలు నూతన ఉత్సాహం కనిపిస్తుందని ఈ ఉత్సాహాన్ని ఈ పట్టుదలను ఎవరు ఆపలేరని శంకర్ పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏక్లాస్ ఖాన్ పేట కోటలో కూడా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని కార్యకర్తల్లో జోష్ నింపారు. కాంగ్రెస్ కంచుకోటకు వ్యూహ రచయితలు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి మరిందరు సీనియర్ నాయకులు పార్టీ అధ్యక్షులు వివిధ విభాగాల నాయకులు చురుకైన కార్యకర్తలు ఉన్నారని విజయం తప్పకుండా కాంగ్రెస్ పార్టీని వరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను మట్టికరిస్తామని శంకర్ శపదం పలికారు. **కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నోళ్లకు అండగా నిలబడతాం షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి** కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు నాయకులకు ఇలాంటి అన్యాయం జరగనివ్వమని మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి భరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించడం ఖాయమని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక ఎన్నికల్లో పూర్తిస్థాయిలో నాయకులను కార్యకర్తలను గెలిపించుకోవడానికి సమర ఉత్సాహంతో ఉన్నారని అన్నారు. పార్టీ వ్యూహకర్తలుగా ఎంతో మంది సీనియర్ నాయకులు ఉన్నారని వారి సహకారంతో కార్యకర్తల అండదండలతో వచ్చే ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ పార్టీలను మట్టి కల్పించడం ఖాయమని ప్రతాపరెడ్డి అన్నారు. **కాంగ్రెస్ పార్టీకి బంగారు భవిష్యత్తు – గుండ్రాతి బాలరాజు గౌడ్** రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి బంగారు భవిష్యత్తు ఉందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాతి బాలరాజ్ గౌడ్ స్పష్టం చేశారు. తన ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి తదితర పార్టీ నాయకులకు శ్రేణులకు పార్టీ అధ్యక్షులకు ఆయా విభాగాల నాయకులకు బాలరాజు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఫరూక్ నగర్ మండలంలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పై చేయి ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు..

## చిరంజీవి హీరో పేరిట మొక్కలు నాటిన ఆప్కారి ఎస్పై.



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్ట్16:** జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా ఆప్కారి ఎస్పై రమేష్ మొక్కలు నాటారు. మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడుతూ చెట్లు పెంచితేనే కాలుష్యం తక్కు వై అనేక రకాలుగా ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తాయని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమాన నాయకుడు విజయ్ .విట్టల్ గౌడ్ .నాగిశెట్టి .విజయ్ కుమార్ .విటల్ .రంగయ్య గౌడ్. వీరేందర్ .ప్రవీణ్ పాటిల్. మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు





**సనత్ నగర్ ( తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) ఆగస్టు 16** మానవాళికి భగవద్గీత ద్వారా శ్రీ కృష్ణుడు ధర్మ మార్గాన్ని బోధించారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారం సికింద్రాబాద్ లోని సంగీత్ థియేటర్ సమీపంలో గల ఇస్కాన్ టెంపుల్ ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మం, ప్రేమ, కరుణ బోధనలు నేటికీ మనకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. పూజల అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట రాంగోపాల్ పేట, బన్సీలాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, నాయకులు మహేష్ యాదవ్, వెంకట్, ఆలయ కమిటీ సభ్యులు సహదేవ్ దాస్, రాధిక పతి, హరికృష్ణ, భక్త సురేష్ తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** మండల వ్యాప్తంగా శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండి సమీపంలోని దేవాలయాలకు ప్రత్యేక పూజలు కొరకు భక్తుల తరలి వెళ్లారు. పలువురు వాకిళ్లలో ముంగిళ్ళలో కృష్ణుడు ఇంట్లోకి వస్తున్నట్టుగా పాదాలను వేసి పూజలు నిర్వహించారు. మరికొందరు తమ పుత్రికలను గోపికలు గా చిన్న కుమారులను శ్రీకృష్ణుని వేషధారణలో తరించారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో స్తంభం ఎక్కే ఆటను యువత అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. అదేవిధంగా గ్రామాలలో సాయంత్రం వేళ యువత ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. పోటీలు పడి ఉట్టి కొట్టి బహుమతులు గెలుచుకున్నారు. మండల కేంద్రం అశ్వారావుపేటలోని పలు వీధులతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఉత్సాహంగా వేడుకలు జరిగాయి.

# ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుని మహెూన్నత వ్యక్తిత్వం, జీవన విధానం నేటి కలియుగంలోను మనకు గొప్ప ప్రేరణ

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శ్రీకృష్ణుడు ప్రవచించిన గీత కేవలం ఆధ్యాత్మిక బోధనాలకే పరిమితం కాదనీ అదొక విజ్ఞాన భాండాగారమనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కృష్ణాష్టమి పురస్కరించుకొని బాలానగర్ డివిజన్ ఇంద్రానగర్ లో నంద గోకుల యాదవ సంఘం ఆహ్వానం మేరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. పిల్లలు గోపికలు, కృష్ణుని వేషధారణలో ఆటపాటలతో సందడి చేసారు. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమాభావంతో స్వీకరిస్తూ, అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని అన్నారు. కృష్ణతత్వం మానవుని మనసులో ఆత్మస్థైర్యం పెంపొందిస్తుందని ప్రేమ, త్యాగం, ధైర్యం, సహనం మానవజీవితంలో అంతర్భాగమై ఉన్నాయన్నారు. ఆదర్శపుత్రుడు, సోదరుడు, మిత్రుడు, సంబంధ బాంధవ్యాలతో సంబంధం లేకుండా ఎల్లపుడూ ధర్మానికి అండగా నిలిచే ఆదర్శ సారధిగా భగవాన్ కృష్ణుడు జీవిత మార్గం ఆచరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు నాగరాజు యాదవ్, ఉపాధ్యక్షులు మధు యాదవ్, కార్యదర్శి రాము యాదవ్, ట్రెజరర్ స్వామి యాదవ్, తిరుపతయ్య యాదవ్, సత్యం యాదవ్, మౌలాలి యాదవ్, శ్రీను యాదవ్, నరసింహ యాదవ్, నాగరాజు యాదవ్, ఈశ్వర్ యాదవ్, గణేష్ యాదవ్, మధు యాదవ్, భాస్కర్ యాదవ్, బాలకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# “పాలమూరు” ఇంట కళ్యాణ వైభోగమే..

**నూతన వధూవరులను దీవించడం కోసం తరలివచ్చిన ప్రముఖులు**

**ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మీడియా ప్రతినిధులు**

**షాద్ నగర్ బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఇంత పెళ్లి సందడి**

**శంషాబాద్ జె.డి కన్వెన్షన్ లో అంగరంగ వైభవంగా విందు వేడుకలు**


**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు, ఎంపీ అరవింద్, ఆచారి తదితరుల రాక**


**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిల రాక తదితర కాంగ్రెస్ శ్రేణులు**

**మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిలో రాక**

**పెళ్లి విందుకు హాజరైన షాద్ నగర్ జర్నలిస్టులు**












శంషాబాద్ లో జెడి కన్వెన్షన్ హాల్లో జరిగిన షాద్ నగర్ బిజెపి సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సోదరుడు కుమారుడి వివాహ విందు వేడుక అంగరంగ వైభవంగా జరుగుతుంది. పెద్ద ఎత్తున బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ తదితర పార్టీల నాయకులతో పాటు మీడియా ప్రతినిధులు ప్రముఖులు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పాలమూరు ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎం. రామచంద్ర రావు, నేషనల్ జనరల్ సెక్రటరీ మురళీధర్ రావు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, తల్లోజు ఆచారి, పైడి రాకేష్ రెడ్డి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులు కేపీ, మదనపురం మాజీ ఎంపిటిసి భార్గవ కుమార్ రెడ్డి, మామిడిపల్లి మాజీ ఎంపిటిసి మాధవి రవీందర్, జర్నలిస్టులు రాకేష్, మన్సూర్ అలీ ఖాన్, కృష్ణ, మహేష్ ముదిరాజ్, జగన్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది..

# అప్పుడు అప్పు చేస్తే శ్రీలంక-ఇప్పుడేమో స్వీడనా? మాజీ ఎమ్మెల్యే “సత్తి”



**తెలుగు-వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అప్పులు చేస్తే ఆంధ్ర శ్రీలంక అవుతుందని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు చంద్రబాబు అప్పులు చేస్తే స్వీడన్ అవుతుందా అని మాజీ ఎమ్మెల్యే, అనపర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ ఎన్నికల ముందు శుష్క వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిన చంద్రబాబు 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఏడాదికి 18 వేలు ఇస్తానని చెప్పడం జరిగిందని ఇప్పుడేమో ఆ వాగ్దానం అమలు చేయాలంటే ఆంధ్రా ను అమ్మేయాలని ఒక్క మంత్రి అనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి అప్పు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తే ఇప్పుడు చంద్రబాబు అప్పు చేసిన సొమ్ము ఏమి చేస్తున్నారని సత్తి సూటిగా ప్రశ్నించారు.స్వయంగా పచ్చ మీడియా పి ఫోర్ విధానం పై చంద్రబాబు నాయుడును ఉతికి ఆరేసిందని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి గుర్తు చేశారు.పి 4’ విధానం ద్వారా రాష్ట్రంలోని పేదరికాన్ని సమూలంగా నిర్మూలిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతున్నారని ప్రస్తావించి ఎమ్మెల్యేపై పలు ఆరోపణలు చేసి ఇంకా పలు విషయాలు మాజీ ఎమ్మెల్యే సత్తి వెల్లడించారు.

# మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హన్మకొండ ఆగస్టు 16:** వాహన దారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వాహన దారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన దారులు ప్రత్యక్షం గా లేదా పరోక్షంగా రోడ్డు ప్రమాదాలకు కారణమ వుతున్నారని, అటువంటి ప్రమాదాల్లో స్వయంగా ప్రాణాలు కోల్పోయే ఘటనలు కూడా సంభ విస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా అనేక కుటుంబాలు తీరని నష్టాన్ని చవి చూస్తున్నాయని, ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరఫున డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వాహన దారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయం లోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీసులకు చిక్కిన వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించ బడుతుంది. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచి, వారి తప్పిదానికి తగిన శిక్షలు విధించ బడుతున్నాయని కమిషనర్ తెలిపారు. ఆగస్టు 09వ తేదీ నుండి వారం రోజుల్లో జరిగిన తనిఖీల్లో మొత్తం కేసులు 324 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కేసులు నమోదు అయ్యాయి. ఇందులో 16 మంది వాహనదారులకు కోర్టు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించగా, మిగితా మొత్తం వాహన దారులు కోర్టుకు 3,95,400/- జరిమానా చెల్లించారు. ఇందులో హన్మకొండ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో 121 కేసులు నమోదు కాగా, నలుగురుకి జైలు శిక్ష పడగా, 1,36,400/-రూపాయల జరిమానాను కోర్టు చెల్లించారు. ఇదే రీతిలో కాజీపేట ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో కేసుల106 కేసుల్లో ఐదుగురికి జైలు శిక్ష పడగా,1,69,300/- జరిమానా, వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 97 కేసుల్లో ఐదుగుకి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో 89,700/- జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ తెలిపారుఈ సందర్భంగా కమిషనర్ వాహన దారులకు సూచిస్తూ “మీ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితు ల్లోనూ మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ తప్పిదం వల్ల ఇతరుల ప్రాణాలు పోవచ్చు. కొందరు శాశ్వతంగాను, మరికొందరు జీవితాంతం మానసిక లేదా శారీరక వికారాలతో బాధపడే పరిస్థితి ఎదుర్కొంటారు. వాహన దారులు మీ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ పోలీసుల ప్రధాన లక్ష్యం” అని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# అనపర్తి అల్లుడు – పాలమూరు మామ అధ్యక్షులుగా నియామకం





**తెలుగు-వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఇటీవల నియోజకవర్గంలో సొసైటీ చైర్మన్లు గా ప్రభుత్వం అనేకమందిని నియమించడం జరిగింది. అయితే అనపర్తి సొసైటీ చైర్మన్గా టిడిపి సీనియర్ నేత, అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను) నియామకం కాగా అనపర్తి మండలం పొలమూరు సొసైటీ అధ్యక్షునిగా దత్తుడు శ్రీను స్వయానా మామ సత్తి సత్యనారాయణ రెడ్డి నియామకం కావడం విశేషం.

# సుజాత విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం








**హన్మకొండ ఆగస్టు 16:** 66 వ డివిజన్ కేంద్రం లోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన 66 వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పతాకావిష్కరణ గావించిన అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ ఎందరో త్యాగ మూర్తులు దేశం కోసం సమర్థన మాన ప్రాణాలను త్యాగం చేసి బ్రిటిష్ వారి నుండి స్వాతంత్రం సాధించు కోవడం జరిగినది ఇప్పటికీ 79 సంవత్సరాలు స్వేచ్ఛ భారతావనిలో దేశం అనేక రంగాల్లో ముందంజ వేయడం జరిగింది శాస్త్ర సాంకేతిక రంగాలు విద్య వైద్య రంగము ఆర్థిక రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుటకు భావి భారత పౌరులుగా మీరందరూ చక్కటి విద్య అభ్యసించి నాటి త్యాగ మూర్తులు సాధించిన స్వేచ్ఛ స్వాతంత్రాలను కాపాడుకుంటూ దేశాభి వృద్ధికి పాటు పడాలని ఎందరో వీర యోధులు సాధించి పెట్టిన ఈ స్వాతంత్రమును పరి రక్షించుకుంటూ దేశ సేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాంకరణ మాట్లాడుతూ నేడు పర్యా వరణము అతి పెద్ద సమస్యగా మారి రాబోయే కాలంలో మనిషి జీవనం ప్రమాదంలో పడుతున్నదని కాబట్టి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి మనందరం ఈ స్వాతంత్ర దినోత్సవం రోజు ప్రతిజ్ఞగా చెట్లు నాటడం ప్లాస్టిక్ ను నిత్య జీవితంలో వినియోగించకపోవడం చేయాలని భారతదేశ పర్యావరణ పరిరక్షణలో కింది స్థాయిలో ఉన్నదాన్ని గుర్తుంచుకుంటూ విరివిగా చెట్లను పెంచి అనేక జీవరాసుల మునగడకు తోడ్పడాలని భావి భారత దేశ పౌరులుగా మీరంతా పర్యావరణ పరి రక్షణలో భాగస్వాములై మీ భావి జీవితాన్ని సుఖవంతం చేసుకుని ఆనంద కరమైన జీవితాన్ని గడపాలని కోరినారు. విద్యార్థినీ విద్యార్థులచే ఉపన్యాస పాటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీ నారాయణ ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు జూపాక నాగరా జు, ఏ. వెంకట్ వి. అక్షిత్ రెడ్డి, పి. వెంకటేశ్వర్లు ఈ. ప్రవీణ్, సిహెచ్. సంధ్య, సుచిత్ర, ఎస్.సంధ్య సబిహా బేగం రాధా కుమారి ప్రవళిక దేవిక, అఖిల, గీత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కోరుట్ల ఆగస్ట్ 16:**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు మెట్ ప ల్లి పట్టణంలో పర్యటించిన మెట్ పల్లి పట్టణ బీఆర్ఎస్ నాయకులువర్షం కురు స్తున్న నేపథ్యంలో మెట్ పల్లి పట్టణంలో పర్యటించిన బీ ఆర్ఎస్ నాయకులు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూ డాలని కమిషనర్ని,సంబంధిత అధికారులను కోరారు. అంగడి బజార్ ప్రాంతంలో ఎలక్ట్రి సిటీ పోల్ కిందపడగా వెంటనే ఏ ఈ అమరేంధర్ కి తెలపగ వెంటనే స్పందించిన ఏ ఈ తగు చర్యలు తీ సుకోని స్థంబాన్ని ఏర్పాటు చేశా రు.ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది కాకుండా చూస్తామని బీఆర్ఎస్ నాయ కులు తెలిపారు.వర్షాలు కు రుస్తున్న నే పథ్యంలో ఏదైనా అత్య వసర పరిస్థితి ఉంటేనే బయటకు రావాలని తెలిపా రు.మెట్ పల్లి ప ట్టణ బీఆర్ఎస్ అధ్య క్షులు బోయి న్ పల్లి చంద్రశేఖర రావు, ఆకుల ప్ర వీణ్, మొరపు తేజ,ఏనుగం దుల శ్రీ నివాస్, ఒజ్జెల శ్రీనివాస్,లక్ష్మణ్ మున్సిపల్ ముజీబ్ తదితరులు న్నారు...

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల ఛానల్



**ఓబులవారిపల్లి ఆగస్టు 16 :-** ఓబులవారిపల్లి మండలం చిన్న వరంపాడు పంచాయతీకి చెందిన జ్ఞానం పల్లి గ్రామస్తులు అడవి పెంచలయ్య ఆది లక్ష్మమ్మ కుమార్ విష్ణు ప్రియ నవీన్ అను వధూవరులను ఆదివారం మాజీ తెలుగుదేశం అధికార ప్రతినిధి మాజీ భత్యాల . చంగల్ రాయులు వధూవరులను ఆశీర్వదించి స్వీట్లు తినిపించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ దంపతులు సుఖ సంతోషాలతో ఆయు ఐశ్వర్యాలతో దీర్ఘసుమంగళీగా వర్ధిల్లాలని దీవించారు అంతేకాకుండా ఇరువురు కుటుంబాలు కూడా కలిసిమెలసి బంధు మిత్రులందరికీ ఉండడంతో పాటు భార్యాభర్తలు ఇద్దరు పాలు నెల వలె కలిసిమెలిసి సంసారం సాగించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అడవి నరసింహులు అడవి శంకర్ అడవి పెంచలయ్య వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి బాధితులకు ఒక భరోసా: ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆర్వ శ్రీధర్



**ఓబులవారిపల్లి ఆగస్టు 16 :-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం సహాయ నిధి బాధితులకు వరం లాంటిది అలాగే ఒక భరోసా అని ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు ఆదివారం ఓబులవారిపల్లి పుల్లంపేట మండలాలలో సుడిగాలి పర్యటన చేపట్టారు అంతేకాకుండా సీఎం సహాయనిధి బాధితులకు చెక్కులు పంపిణీ చేసి భరోసాను కల్పించారు ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ సారధ్యంలో రాష్ట్ర %శీ% అంచెలంచెలుగా ముందుకు సాగుతుంది దినదిన అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. మండలాలలో ఉన్న టిడిపి మండల అధ్యక్షులు నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల టిడిపి అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు ఆరే సురేష్ మాజీ సర్పంచ్ శివయ్య రామక్కపల్లి యూత్ తదితరులు పాల్గొన్నారు

# గండి దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తాం

**● మాజీ ఎమ్మెల్సీ పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి**



**వేంపల్లె ఆగస్టు 16 :-** శ్రీ గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తామని మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పేర్కొన్నారు. గండి శ్రావణ నాలుగవ శనివారం సందర్భంగా ఆయన,ఆయన సతీమణి జడ్పిటిసి సభ్యులు మారెడ్డి లతా రెడ్డి లు శ్రీ వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రీ గండి వీరాంజనేయ స్వామి శ్రావణమాస ఉత్సవాల్లో పాల్గొనేందుకు గండికి వస్తున్న భక్తులకు సంబంధించిన సౌకర్యాలను వారు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు మంచి సౌకర్యాలు కల్పించాలని ఆలయ నిర్వాహకులను వారు కోరారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వేంపల్లి మండల కన్వీనర్ సింగారెడ్డి. రామముని రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి



**పత్తికొండ, రూరల్ ఆగస్టు 16:-** ఒంగోలు లో ఆగస్టు 20 నుండి 25 వరకు జరిగే సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పి రామచంద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం ఈ సందర్భంగా మహాసభలకు సంబంధించి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు చేసుకుని నేటికీ శత ఉత్సవాలు జరుపుకుంటూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎప్పటికప్పుడు ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అగ్రభాగాన నిలబడిన పార్టీ భారత కమ్యూనిస్టు అని అన్నారు. అలాగే మన జిల్లా ప్రాంతంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి వెనుకబడిన కర్నూలు జిల్లాకు అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ఒంగోలు నగరంలో జరిగే రాష్ట్ర మహాసభలో చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలకు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి మేధావులు, రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలందరూ పాల్గొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి భీమ లింగప్ప, పత్తికొండ, తుగ్గలి, మద్దికేర మండల కార్యదర్శులు యు. కారుమంచి, సుల్తాన్, నాగరాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్. రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కృష్ణయ్య, మండల సహాయ కార్యదర్శి జై. కాశీం, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం దివ్యాంగులపై కక్ష సాధింపు తగదు

**● స్టేట్ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ బత్తల వెంకటరమణ**

**రామాపురం ఆగస్టు 16:-** ఎన్నికల ముందు దివ్యాంగుల సాధికారాతే మా ధ్యేయం ఆత్మగౌరవమే మా లక్ష్యం అని అమలు కానీ హామీలతో దివ్యాంగులను నమ్మించి వారి ఓట్లతో గద్దెనెక్కిన కూటమి అధికారం చేపట్టిన ఆరు నెలలకే దివ్యాంగుల పట్ల కుట్రలు పథకం ప్రకారం అమలుకు నాంది పలికి సదరం సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ లకు తెర తీసి పింఛన్ దారుల అర్హతను పునర్ పరిశీలన చేసుకోమని నానా ఇబ్బందులు పెడుతూ నేడు కుట్రలో చివరి అంకానికి రావడం జరిగింది అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల 20వేల మంది దివ్యాంగులైన అర్హులు పెన్షన్లు పొందుతూ ఉంటే వారందరికీ వైకల్య పునర్ పరిశీలన చేసి వారిలో వేల సంఖ్యలో లక్షల సంఖ్యలో లబ్ధిదారులను అనర్హులుగా చిత్రీకరించి వారి జీవితాలపై ఆర్థిక మూలాలపై దెబ్బతీసే విధంగా నేడు ప్రభుత్వం కుట్రపూరితంగా పెన్షన్లు తొలగింపు ప్రక్రియకు కంకణం గట్టుకొని వైకల్యంతో ఉన్నవారికి పోలియో వ్యాధిగ్రస్తులకు వారి వైకల్య శాతంలో భారీ మార్పులు చేస్తూ ఇప్పటివరకు పర్మినెంట్ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందుతున్న వారికి వారి వైఖల్య శాతాన్ని తగ్గించి ఉదా.. 20 30 సంవత్సరాల నుండి 90% వైఖల్యం ఉన్న వారిని నేడు పునర్ పరిశీలన చేసి 60 శాతం వైకల్యాన్ని ధ్రువీకరించి టెంపరరీ సర్టిఫికెట్లు మంజూరు చేయటం చాలా దారుణం రాష్ట్రంలో ఇంత దారుణమైన పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో దివ్యాంగులకు మెరుగైన జీవన భద్రత కల్పిస్తానని ప్రభుత్వం ద్వారా అందించేటువంటి అన్ని సంక్షేమ పథకాలలో వారికి రావలసిన రాయితీలు వాటాలు ఇప్పించే దానిలో నేను బాధ్యత తీసుకొని దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తానని నన్ను నమ్మండి అని దివ్యాంగులను వంచించిన మోసం చేసిన ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనసేన అధ్యక్షులు కూడా కనీసం దివ్యాంగులకు జరుగుతున్న అన్యాయం పట్ల నోరు మెదపకపోవడం కడుశోచనీయమని దివ్యాంగుల సమాజం మొత్తం గగ్గోలు పెడుతున్న వారికి చీమకుట్టినట్టైనా లేదు ఒక విధంగా చెప్పాలంటే దివ్యాంగుల సమాజం మొత్తం పవన్ కళ్యాణ్ వైపు చూసి కూటమి ప్రభుత్వాన్ని హక్కున చేర్చుకొని విలువైన ఓట్లు వేసి అధికారాన్ని అందించారు ఇటువంటి దివ్యాంగులను సైతం పవన్ కళ్యాణ్ మరిచిపోవటం చాలా దారుణం అని ఇప్పటికైనా ప్రభుత్వం దివ్యాంగులకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి మరోసారి వారి నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని దివ్యాంగుల సమాజానికి న్యాయం చేయాలని



ప్రభుత్వాన్ని కోరుతూ లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులందరికి న్యాయపోరాటం చేస్తామని వైఎస్ఆర్ సీపీ స్టేట్ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ బత్తల వెంకటరమణ ఆగ్రహం వ్యక్తం చేశారు రాబోయే రోజుల్లో అతి త్వరలోనే దివ్యాంగుల పట్ల కొనసాగుతున్న దారుణాలను వారికి జరుగుతున్న అన్యాయాలను మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ ఆర్సిపి జాతీయ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి ఖచ్చితంగా అర్హులైన దివ్యాంగుల పక్షాన పోరాటం చేయడానికి వైఎస్సార్సీపీ దివ్యాంగుల విభాగం తరుపున గట్టిగా పోరాటం చేస్తుందని లబ్ధిదారులకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తుందని ఈ కార్యక్రమంలో దివ్యాంగులను దివ్యాంగ సంఘాలను ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు పోయి జరుగుతున్న దాష్టికాన్ని ఎండగడతామని బత్తల వెంకటరమణ హెచ్చరించారు.

# నేడు సర్దార్ గౌతు లచ్చన్న గారి జయంతి

**● అదనపు ఎస్పీ వెంకటాద్రి**


**రాయచోటి ఆగస్టు 16:-** అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం రోజు సర్దార్ గౌతు లచ్చన్న "జయంతి" సందర్భంగా..అదనపు ఎస్పీ వెంకటాద్రి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారుఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సర్దార్ గౌతు లచ్చన్న ఆగష్టు 16, 1909 సం. లో బారువా గ్రామం, సోంపేట మండలం, శ్రీకాకుళం జిల్లాలో జన్మించారు, భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి లచ్చన్న . లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. తెలుగు వారి రాజకీయ జీవనములో స్వాతంత్ర్యానికి ముందు, తరువాత ప్రభావితము చేసిన నాయకుడు లచ్చన్న. గౌతు లచ్చన్న మెట్రిక్యులేషన్



చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపు విని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో చేరాడు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపునిచ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న గారు బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఉద్యమాన్ని నడిపారు. 1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్న గారిని బంధించి రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. గాంధీజీ గారు నడిపిన ఉద్యమాలలో భాగమే అంటరానితనం నిర్మూలన. ఆ ఉద్యమం లో బాగమైన లచ్చన్న గారు అంటరానితనం మీద కత్తి ఝుళిపించారు. స్వాతంత్ర్యోద్యమంలో చివరి పోరాటం అయిన క్విట్ ఇండియా ఉద్యమం. 1942లో జరిగిన ఈ ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నగారిని ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి ఇచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న గారు ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనారు. ఒక నాయకుడిగా, గౌతు లచ్చన్న ఎప్పుడూ పేద ప్రజల సంక్షేమం కోసమే కృషి చేశారు. రాజకీయాలలో పారదర్శకత, నిజాయితీ, మరియు ప్రజాసేవకు ఆయన ఒక మంచి ఉదాహరణ. ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను మనం అందరం అనుసరించాలి. ఈ సందర్భంగా, ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకుని, మనం కూడా మన వంతుగా సమాజ సేవలో పాలుపంచుకోవాలని. అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం. వెంకటాద్రి పేర్కొన్నారు.

# ప్రొద్దుటూరులో కృష్ణాష్టమి వేడుకలు

**పొద్దుటూరు ఆగస్టు 16:-** శివాలయం వీధిలోని శ్రీ కృష్ణాలయంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారిని దర్శించు కునేందకు వచ్చిన భక్తులతో ఉదయం నుంచి ఆలయంలో సందడి నెలకొంది. తెల్లవారుజామున వేణుగోపాలస్వామికి పంచామృతాభిషేకం, గో క్షీరాభిషేకంలను నిర్వహించి నూతన పట్టువస్త్రాలు, వెండి కవచాలు, రంగురంగుల పూలదండలు, గజమాలలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి కాయాక ర్పూరాలను నైవేద్యంగా సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఉట్టికొట్టు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణుని ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి, సుందరంగా రూపొందించిన రథం పై కొలువుదీర్చి డప్పువాయిద్యాలు, చక్కభజన, కోలాటం, బాణ సంచా పేళుల్ల మధ్య వేడుకగా గ్రామోత్సవం నిర్వహించారు.**శ్రీకృష్ణున్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్:**స్థానిక శ్రీకృష్ణాలయంలోని శ్రీకృష్ణున్ని శనివారం ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రమేష్యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆలయంలో శ్రీకృష్ణాలయ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవ సంఘ సమావేశంలో పాల్గొని యాదవులు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ తెలిపారు. యాదవ వైద్యులు డాక్టర్ నాగార్జున, డాక్టర్ సత్యరంగయ్యలతో పలువురు వైద్యులను మెమెంటో. తిరుమల ప్రసాదాన్ని అందచేశారు. కార్యక్రమంలో యాదవ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బాలసుబ్బరాయుడు యాదవ్, కార్యదర్శి రాచగొల్ల వెంకటరమణ యాదవ్, కోశాధికారి రామబోయిన



వెంకటయ్య యాదవ్, మాజీ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్, యాదవ ప్రముఖుల పాల్గొన్నారు.

# ఉచిత బస్సుల పేరుతో ఆడవారిని కించపరచడం తగదు

**ప్రొద్దుటూరు ఆగస్టు 16:-** ఉచిత బస్సుల పేరుతో ఆడవారిని కించపరచడం ఎంతవరకు న్యాయమని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక దొరసానిపల్లె లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రారంభించిందని, కేవలం పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ సర్వీసులలో మాత్రమే ఈ పథకాన్ని అమలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తూ నిత్యావసర ధరలు విపరీతంగా పెంచారని విమర్శించారు. ఇప్పటి కైనా ప్రభుత్వం ఉచిత బస్సు పథకాన్ని అంతరాష్ట్ర సర్వీసులతో సహా అన్ని సర్వీసులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో శాంతియుత నిరసన చేస్తామన్నారు.



# ఘనంగా కృష్ణాష్టమి.

**- చిన్నారులను కృష్ణులుగా అలంకరించిన తల్లిదండ్రులు.**







**పత్తికొండ రూరల్ ఆగస్టు 16:-** కృష్ణాష్టమి సందర్భంగా పలు ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు జరిగాయి. ఆదివారం పట్టణంలోని శ్రీకృష్ణుని ఆలయాల్లో కృష్ణునికి పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఇక కృష్ణునిపై ప్రేమతో చాలామంది తల్లిదండ్రులు తమ చిన్నారులను కృష్ణుని వేషాలతో అలంకరించి తమ సరదా తీర్చుకున్నారు. శ్రీకృష్ణ వేషాధారణలో చిన్నారులు అలరించారు. హైటెక్ శ్రీకృష్ణుని లాగా కృష్ణుడు సైకిల్ తొక్కడం ఆకర్షించింది.

# ఆలూరు ఎంపిడిఓ కార్యాలయం ముందు వికలాంగుల ధర్నా



**ఆలూరు ఆగస్టు16:-** ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెంక్షన్ లను తగ్గించేందుకు కుట్ర చేస్తున్నారని వికలాంగులు ఆందోళనకు దిగారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు ఎంపీడీవో కార్యాలయం ముందు వికలాంగులు నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వికలాంగులు మాట్లాడుతూ వికలాంగులకు వారి అంగవైకల్యాన్ని బట్టి పర్సంటేజ్ ఇచ్చే వారని, ఆ పర్సెంటేజ్ పూర్తిగా తగ్గించి అంగవైకల్యం లేదంటూ పెన్షన్లు తొలగించాలని కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వివిధ రకాల వికలాంగుల కు అంగవైకల్యం ఎక్కువ శాతం ఉండడంతో పెంక్షన్ కు అర్హులయ్యారని,ప్రస్తుతం వికలాంగ శాతం ఎక్కువగా ఉన్న వారికి కూడా వికలాంగ శాతం తక్కువగా చూపించి పెంక్షన్ లను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని వికలాంగులు ఆవేదన చెందారు. ప్రభుత్వం వెంటనే ఇలాంటి నిర్ణయాలను వెనక్కు తీసుకొని, వికలాంగులకు అన్యాయం జరగకుండా చూడాలని వారు కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# చెన్నూర్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**చెన్నూరు ఆగస్టు 16:-** చెన్నూరు మండల వ్యాప్తంగా శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ప్రజలు సాంప్రదాయ పద్ధతిలో జరుపుకున్నారు. చెన్నూరు ప్రధాన రామాలయంలోని రాధాకృష్ణ భజన మందిరంలో తెల్లవారుజామున ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. చెన్నూరు బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఉన్న పాండురంగ స్వామి మూల విరాట్ కు వేద పండితులచే ఉదయం ప్రత్యేక పూజలు అలంకరణ నిర్వహించారు. చెన్నూరు మండలం కొండపేట గ్రామంలో వెలసిన ఇస్కాన్ భజన మందిరంలో రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు పూల అలంకరణ నిర్వహించారు. ఇస్కాన్ భక్తులు కీర్తనలు నిర్వహించారు. చెన్నూరు నాగలకట్ట వీధిలో వెలసిన ఇస్కాన్ భజన మందిరంలో రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. చెన్నూరులో పలు ప్రాంతాల్లో వారి వారి ఇళ్లల్లో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు అలంకరణ నిర్వహించారు. పిల్లలను శ్రీకృష్ణుడు రాధా అలంకరణలతో నిర్వహించి నృత్యాలు చేయించారు. మండలంలో ప్రతి గ్రామంలోనూ శ్రీ కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.

# అంబేద్కర్ ఒక భారత రాజ్యాంగ.. నిర్మాతే కాదు ముందుచూపు గల కాలజ్ఞాని

- బావి భారత పౌరుల ఆశాజ్యోతి పలువురికి ఆదర్శం..
- బిజెపి మండల అధ్యక్షుడు ముక్కారూపేసిరెడ్డి



**ఓబులవారిపల్లి ఆగస్టు 16 :-** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక రాజ్యాంగ నిర్మాత కాదని లోకమాన్యుడు ముందుచూపు గల కాలజ్ఞానం భారతదేశ రూపురేఖలను మార్చిన మహోన్నత. సంఘసంస్కర్త ప్రపంచ జ్ఞాని భావితరాల పౌరుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు శనివారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట గ్రామంలో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఓబులవారిపల్లి మండలం బిజెపి అధ్యక్షులు మక్కా రూపేష్ రెడ్డి సీనియర్ నాయకులు పులుసు రామసుబ్బారెడ్డి దళి త నాయకుడు జయరాజ ఆధ్వర్యంలో పూలమాల వేసి స్వాతంత్ర సమరయోధుల గురించి మరించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రావడానికి ఎంతో మంది మహానుభావులు ప్రాణ త్యాగాల ఫలమేనని అంతేకాకుండా సుభాష్ చంద్రబోస్ శ్రమ ఎంతో దాగి ఉందన్నారు అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదే వ్ ఎంతోమంది ప్రాణాలు బలుపుని బ్రిటీష్ వారి చేతుల్లో అమరులైన జలియన్వాలాబాగ్ ప్రజల త్యాగాల వల్లే నేడు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు అదేవిధంగా అంబేద్కర్ ఆశయాలతో పేద బడుగు బలహీన వర్గాల వారు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకుని అంబేద్కర్ ఆసియా సాధన కోసం ఆయన ఆశయాల కోసం పాటుపడాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రశాంత్ రెడ్డి దళిత నాయకులు శ్రీనివాసులు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు


# కుమ్మర్ల చేతికి పని లేక వృత్తిని వదిలి వ్యాపారం చేసుకుంటూ రెడీమేడ్ విగ్రహాలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న కుమ్మర కులస్తులు.





**పత్తికొండ ఆగస్టు 16:-** వారు చేతితో చేసిన కుండలు వేసవికాలంలో చల్లదనంతో దాహం తీర్చాయి.. వాళ్లు చేసిన వంట వస్తువులు ఇళ్లల్లో వంటవార్పులకు ఉపయోగపడ్డాయి... వారు చేసిన కుండలు బోనాలు గా మారాయి... అలాంటి కుమ్మర్లకు రాను రాను వారి చేతి కష్టానికి ప్రయోజనం లేకుండా, వ్యాపారాలు జరక్క చేతి వృత్తి మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాంటి సమయంలో నిరుత్సాహం చెందక కుమ్మరి కులస్తుల యువకులు కాలానుగుణంగా పోటీపడుతూ కొందరు మట్టి వినాయక విగ్రహాలు చేసి విక్రయిస్తుండగా.. మరికొందరు రెడీమేడ్ విగ్రహాలు తెచ్చి విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. పెట్టుబడి కోసం అప్పులు తెచ్చి మరికొందరు అప్పుల పాలవుతున్నారని కుమ్మరి కులస్తులు వాపోతున్నారు. ఈ మధ్యకాలంలో కుమ్మరి కులస్తులకు చేతి పని కి సరైన గిరాకీ లేకపోవడంతో రెడీమేడ్ వస్తువులపై ఆధారపడి గుంటకల్, అనంతపూర్, హైదరాబాద్, బెంగళూరు లాంటి ప్రాంతాల నుండి వస్తువులు తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తూ వారి జీవనం సాగిస్తున్నారు. పండుగ సీజన్లకు అనుకూలంగా విగ్రహాలను తెచ్చి ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా పత్తికొండ పట్టణానికి చెందిన కుమ్మరి యువకులు దాదాపు లక్ష ల రూపాయల పెట్టుబడులు పెట్టి వినాయక విగ్రహాలను తీసుకువచ్చి అమ్మకాలు చేస్తున్నారు. పత్తికొండ మండలంతో పాటు తుగ్గలి, మద్దికేర, తదితర మండలాల్లో విగ్రహాలు కొనేందుకు గతంలో గుంటకల్లు ధర్మవరం, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లి లక్షలు పెట్టి విగ్రహాలు తెచ్చుకునేవారు. అలాంటి ఇబ్బందులు తొలగించేందుకు ఈ కుమ్మరి వ్యాపారస్తులు అందమైన రకరకాల వినాయక విగ్రహాలు 2 అడుగుల నుండి 12 అడుగుల దాకా ఉండే విగ్రహాలు తెచ్చి,దాదాపు 3 వేల రూపాయల మొదలు 30 వేల దాకా విలువ చేసే విగ్రహాలను తెచ్చి విక్రయిస్తున్నారు. విగ్రహాల కోసం అంత దూరం వెళ్లి ఇబ్బంది పడకుండా అనువైన ధరలకే పత్తికొండ ప్రజలకు విగ్రహాలు అందిస్తున్నామని కుమ్మరి లోకేష్ తెలిపారు. విగ్రహాలు కావలసినవారు క్రింది ఫోన్ నెంబర్ కు 9951436089 సంప్రదించాలని కోరారు.

# వేంపల్లెలో ఘనంగా కేజ్రీవాల్ పుట్టిన రోజు వేడుకలు.



**వేంపల్లె ఆగస్టు 16 :-** ఢీల్లీ మాజీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ పుట్టిన రోజు వేడుకలను శనివారం వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. ఢీల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పుట్టిన రోజు పురస్కరించుకొని వేంపల్లెలోని ఆమ్ఆద్మీపార్టీ కార్యాలయంలో ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, కో కన్వీనర్ దాదా పీర్ ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. తమ నాయకుడి 57వ పుట్టిన రోజు వేడుకలను కార్యకర్తల మధ్య చేపట్టినట్లు ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా తెలిపారు. దేశ రాజకీయాల్లో ఓటుకు నోటు లేని రాజకీయానికి శ్రీకారం చూట్టిన వ్యక్తి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ముఖ్యమంత్రిగా పరిపాలన చేసే సమయంలో విద్య, వైద్యంలో పెను మార్పులు తెచ్చిన ఘనత కేజ్రీవాల్ కే దక్కిందన్నారు. ప్రజలందరికి తాగునీరుతో పాటు సాగునీరు, నాణ్యత గల విద్యుత్ ను అందించడం జరిగిందన్నారు. అవినీతి లేని ప్రజా ప్రభుత్వాన్ని అమలు చేసిన ప్రభుత్వం ఎదైనా ఉందంటే అమ్ ఆద్మీ పార్టీనే అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో అందించిన విద్యా విధానాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేసేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో కన్వీనర్ దాదా పీర్, గౌస్, షబ్బీర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**రామాపురం ఆగస్టు 16 :-** రామపురం మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రామాపురంలోని హరిహ రాలయంలో శ్రీకృష్ణుని పటాలకు పూలమాలలు వేసి అత్యంత వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారుఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు వీరారెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు దేవకీ, వసుదేవులకు మథురలో జన్మించాడనీ అప్పటి మథుర రాజు కంసుడు తన సోదరి దేవకీ 8వ సంతానం చేతిలో మరణిస్తాడని ఒక జోస్యం విన్నాడనీ దీంతో కంసుడు దేవకీ, వసుదేవులను జైలులో బంధించాడనీ అయినప్పటికీ శ్రీకృష్ణుడు జన్మించిన రాత్రి, దైవిక శక్తుల సహాయంతో.. వసుదేవుడు ఆ బాలుడిని గోకులంలోని నందగోపుడు, యశోద దంపతుల వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ శ్రీకృష్ణుడు యశోద తల్లి మమకారంలో యాదవ బాలుడిగా పెరిగాడనీ గుర్తు చేశాడు ఈ కార్యక్రమంలో రామాపురం మండలం విహెచ్ పీ అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డి విహెచ్ పి సభ్యులు ప్రసాద్ రెడ్డి దామోదర నాయుడు భాస్కర్ రెడ్డి వెంకటసుబ్బయ్య సాయిబాబా రెడ్డప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మలబార్ గోల్డ్, డైమండ్స్ “వ్యానా కలెక్షన్ ఆవిష్కరణ ప్రత్యేక ఆఫర్




**కడప ఆగస్టు 16:-** ఆగస్టు :ప్రతి మహిళ తన ప్రత్యేకతను వెల్లడించుకునే విధంగా, మలబార్ గోల్డ్ , డైమండ్స్ సంస్థ “ వ్యానా” అనే వినూత్న కలెక్షన్ ను ఆవిష్కరించింది. ఈ సేకరణ ప్రత్యేకంగా మహిళల వ్యక్తిత్వం, అంతర్గత బలం, సత్తా, సౌందర్యం ప్రతిబింబించేలా రూపొందించారు. 18 మరియు 22 క్యారెట్ల బంగారం, ప్రత్యేకమైన వజ్రాలతో “వ్యానా” కళాత్మకంగా రూపొందించబడింది. ఈ కలెక్షన్తో పాటు, మలబార్ గోల్డ్ , డైమండ్స్ ప్రముఖ పత్రికం ద్వారా ప్రకటించినఆఫర్ ప్రకారం, సెప్టెంబర్ 7, 2025 వరకు వజ్రాలతో కూడిన రత్నాభరణాలపై 25% వరకు తక్కువ ఛార్జీలు వర్తించనున్నాయి. ఇది వినియోగదారులకు మంచి లాభాన్ని అందించే అదునైనా అవకాశం.“వ్యానా” ఆవిష్కరణ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ , డైమండ్స్ సంస్థ అధ్యక్షుడు ఎం.పి.అహ్మద్ మాట్లాడుతూ, “ఈ కలెక్షన్ మహిళల్లోని ఆత్మవిశ్వాసం, బలం, వ్యక్తిత్వానికి ప్రశంస” అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంస్థ బ్రాండ్ అంబాసిడర్ శ్రనిధి శెట్టి పాల్గొన్నారు.ప్రపంచవ్యాప్తంగా 13 దేశాల్లో 400 షోరూమ్లతో ఉన్న మలబార్ గోల్డ్ ,డైమండ్స్, అత్యంత విశ్వసనీయ గోల్డ్/డైమండ్స్ రిటైలర్ గా పేరు సంపాదించింది. వినియోగదారుల నమ్మకం, నాణ్యత, విధేయతకు మారుపేరు అయిన ఈ సంస్థ, ప్రతి కొనుగోలుదారుడికి 100% HUID ధృవీకరణతో నాణ్యమైన ఆభరణాలను అందిస్తోంది.అంతే కాక, వ్యాపార లాభాల్లో 5% ను విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక కార్యక్రమాలకు కేటాయిస్తుండటం సంస్థ విశిష్టతగా నిలుస్తోంది.మహిళల ప్రత్యేకతను ప్రశంసించే “వ్యానా” కలెక్షన్తో ప్రత్యేక ఆఫర్ను వినియోగదారులు అందుకున్న అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు మా విలువైన కస్టమర్ల కుమార్తెలు, మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ ఇషాక్ బాషా గారు, స్టోర్ హెడ్ లేసన్ సత్యన్ గారు, స్టోర్ మేనేజర్ నరేంద్ర కుమార్ గారు మరియు కడప మేనేజ్మెంట్ సిబ్బంది సమక్షంలో ‘వ్యానా కలెక్షన్’ ఆవిష్కరణ జరిగింది.

# భక్తులతో కిక్కిరిసిన గండిక్షేత్రం

- కాలినడకన వెళ్లే భక్తుల కోసం దారి పోడవున ఉచిత అన్నదాన శిబిరాలు

**వేంపల్లె ఆగస్టు 16:-** శ్రీ గండి వీరాంజనేయ స్వామి నాలుగవ శ్రావణ మాసాఉత్సవాల్లో భాగంగా నాల్గవ శనివారం గండి క్షేత్రానికి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.దీంతో గండి క్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. గండికి వెళ్లే భక్తుల కోసంవేంపల్లె లోని రాయచోటి బైపాస్ వద్ద నుండి గండి క్షేత్రం వరకు దారి పోడవున ఉచిత అన్నదాన శిబిరాలను దాతలు ఏర్పాటు చేశారు. రాయచోటి బైపాస్ లో ఆకు తోట రైతులైన బాబావలి, సయ్యద్ వలి, పఠాన్ టోపి, సిరిగి రెడ్డి ఆంజనేయులు, కమాల్, రామచంద్ర, వేంపల్లెకు చెందిన మహేష్, రామకృష్ణ, బాల చంద్రారెడ్డి, కల్లూరి శివ, మల్లికార్జున, కారుపురెడ్డిపల్లెకు చెందిన వెంకట సుబ్బారెడ్డి, ప్రొద్దుటూరుకు చెందిన రామ పుల్లయ్య, దాసరి మహేష్, వేంపల్లెకు చెందిన మానవతా సేవా సంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, శారద పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు సలీం, గాలి హరిప్రసాద్ అనే దాతలు భక్తులకు అన్నదానం, అల్పాహారం కార్యక్రమాలు చేపట్టారు. అలాగే గండికి వెళ్లే వారికి తాగునీరు, మజ్జిగ, అరటి పండ్లును పంపిణీ చేశారు. ఉదయం అల్పాహారాన్ని కూడ ఏర్పాటు చేశారు.వేంపల్లె మీదుగా వీరపునాయునిపల్లె, వేముల, పులివెందుల, పెండ్లిమర్రి, మండలాల నుండి చాలా మంది భక్తులు కాలినడకన గండికి వెళ్లి శ్రీవీరాంజనీయ స్వామిని దర్శించుకున్నారు. నాల్గవ వారంలో గండికి ఎక్కువ సంఖ్యలో తరలి రావడంతో వేంపల్లె కూడ భక్తులతో కిటకిటాడింది. తెల్లవారుజామున నుండే ఎక్కువగా మహిళాలు కాలినడక గండికి తరలి వెళ్లారు. అయా ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు నిర్వహించి కాలినడకన వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.



# దగ్గుబాటిని, చిరంజీవి ఆదర్శంగా తీసుకోవాలి.

**● చిరంజీవికి రెండేసి పెన్షన్లు అవసరమా!**

**● కూటమి మాజీ ప్రభుత్వ నేతలకు ఒక్కొక్కరికి రెండేసి పెన్షన్లు.**

**ఉరవకొండ ఆగస్టు 16:-** మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు పొందుతున్న రెండేసి పెన్షన్లను స్వచ్ఛందంగా వదులుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు కాగా చిరంజీవి ఆదర్శంగా నిలిచి రెండేసి పెన్షన్లను తక్షణమే వదులుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఎంపీ ఎమ్మెల్యే మంత్రులుగా పెన్షన్ తీసుకోవాల్సిన అవసరం లేని ఎందరో రాజకీయ నాయకులు పొందుతున్న పెన్షన్నుదగ్గుబాటిని పలువురు ఆదర్శంగా తీసుకొని వదిలివేయాలని సమాచార హక్కు చట్టం కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ అవసరం లేని వారు స్వచ్ఛందంగా వదులుకోవాలని గ్యాస్ బిల్లు రసీదుల ద్వారా విస్తృత ప్రచారం చేస్తోంది. అయితే ఆచారం చెప్పినోల్లే ఆకూటికి లోబడ్డారన్న చందంగా పలువురు రాజకీయ నేతలు రెండేసి పెన్షన్లు పొందుతున్నారు. అలాంటి వారిలో భాజపా, టిడిపి, కాంగ్రెస్ నేతలు ఉన్నారు. వీరు కోట్లకు పడగలెత్తారు. రాజకీయ పెన్షన్లు తీసుకోవాల్సిన అవసరం ఏమాత్రం వారికి లేదు. అలాంటి నేతలు పింఛన్ల కోసం కక్కుర్తి పడటం విస్మయాన్ని కలిగిస్తోంది. రాజకీయ నాయకుల హోదాల్లో మంత్రులుగా ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా ఎన్నో వసతులు పొందారు. తిరిగి మాజీలుగా పెన్షన్లు పొందుతున్నారు. ఏనుగు చచ్చినా వేయి వరహాలు అంటే ఇదే కాబోలు.. 1953 వేతనాలు పెన్షన్ యాక్టివ్ సవరించి ఒక వ్యక్తికి ఒక పెన్షన్ అందేలా చర్యలు తీసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చర్యలకు శ్రీకారం చుట్టారు. ఆర్టిఐ ఆక్టివిటీ గణేష్ ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. సహ చట్టం ద్వారా రాజకీయ నాయకులు పొందుతున్న రెండేసి పెన్షన్లను బట్టబయలు పెట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రముఖ నటుడు చిరంజీవి రెండేసి పెన్షన్లు పొందుతున్నారు. ఒకటి ఎంపీగా మరొకటి ఎమ్మెల్యేగా పెన్షన్లు పొందుతున్నారు. ఆయన పెన్షన్ ఐడీలు 1942,4078: ఇతనికి పెన్షన్లు పొందాల్సిన అవసరమే లేదు. కాగా సాయం సమయంలో అందరికంటే ముందు ఉంటారని తెలిపారు. నెలకు 61 వేలు పొందుతున్నారు. దీనిని స్వచ్ఛందంగా వదులుకొని ఆదర్శంగా నిలవాలి. అశోక గజపతిరాజు : ఇతను సైతం రెండేసి పెన్షన్లు పొందుతున్న వారిలో ఉన్నారు. అధికార పార్టీకి చెందిన వారు కాగా అధిక మొత్తం పెన్షన్ పొందుతున్న వారిలో ఈయన ఉన్నారు. ఇతను ఒక పెద్ద జమీందారు కుటుంబీకుడు. పెన్షన్ పొందటం అవసరమా అని ప్రశ్నించారు. కాగా కూటమి ప్రభుత్వ సిఫారసు మేరకు గోవా గవర్నర్గా నియామకం కావడంతో పెన్షన్ వదులుకొని జీతం మాత్రం పొందుతున్నారు. కర్నూలు జిల్లాకు చెందిన టీజీ వెంకటేష్ పెన్షన్ ఐడీలు2113,333 రెండు పెన్షన్లు నెలసరి 61 వేలు పొందుతున్నారు. ఇతను ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త. ఇతను పెన్షన్ పొందటానికి అనర్హుడు. నెల రోజుల ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు : నెలరోజుల ముఖ్యమంత్రిగా పనిచేసిన నాదెండ్ల భాస్కరరావు సైతం ఎంపీ ఎమ్మెల్యేగా నెలకు 61 వేల రూపాయలు పొందుతున్నారు అనంత వెంకటరామిరెడ్డి: వైయస్సార్సీపీ పార్టీకి చెందిన అనంత వెంకటరామిరెడ్డి ఎంపీ ఎమ్మెల్యే 674,371 ఐడి నెంబర్లతో నెలకు 61 వేలు పెన్షన్ పొందుతున్నారు. తెలంగాణకు చెందిన సర్వే సత్యనారాయణ మంత్రి ఎమ్మెల్యేగా పనిచేశారు 694,2223 పెన్షనర్ ఐడి నెంబర్లతో నెలకు అరవై ఒక్క వేల రూపాయలు పొందుతుండగా, సోయా బాబురావు 1383990 ఐడి నెంబర్లతో నెలకు 61 వేల రూపాయలు పొందటం గమనార్హం కాగా దగ్గుపాటి వెంకటేశ్వరరావు మంత్రిగా రాజ్యసభ సభ్యునిగా పొందుతున్న రెండేసి పెన్షన్లను స్వచ్ఛందంగా వదులుకొని పలువురు రాజకీయ నేతలకు ఆదర్శంగా నిలిచారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో వీరి అనంతరం పెన్షన్ పొందటానికి జీవిత భాగస్వాములు సైతం అర్హులే. పెన్షన్ పొందుతున్న అధికుల్లో ధనవంతులు పారిశ్రామికవేత్తలు. ఒక వ్యక్తి ఒక పెన్షన్ పొందటం ఓకే. మరి రెండేసి పెన్షన్లు పొందటం సరికాదు. వీరే కాకుండా మరి కొంతమంది రాజకీయనేతలు ద్వంద పెన్షన్లు పొందుతున్న వారు ఉన్నారు. 1953 వేతనాలు పెన్షన్ల యాక్టు సవరించి ఒక వ్యక్తి ఒకే పెన్షన్ పొందే విధంగా చట్ట సవరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే చట్ట సవరణ కోసం ఉద్యమించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా శ్రీకారం చుట్టాలని, తదనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేశారు.


Size of this PNG preview of this SVG file: 331 × 500 pixels. Other resolutions: 159 × 240 pixels | 318 × 480 pixels | 508 × 768 pixels | 678 × 1,024 pixels | 1,356 ×


## ఉరవకొండలో జోరుగా పదవుల పందేరం





**ఉరవకొండ ఆగస్టు 16 :-** ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ ఇలాఖా లో జోరుగా పదవుల పందేరం సాగుతోంది. ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నోబిలం దేవస్థానం పాలకమండలి చైర్మన్, ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, సింగిల్ విండో అధ్యక్ష పదవులకు తమకు దక్కుతుంది అంటే కాదు తమకే దక్కుతుందని జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని టిడిపి సీనియర్ నాయకులు, మండల పార్టీ కన్వీనర్ నరిసేటి విజయ్ కుమార్ ఆశావహుల జాబితాలో ముందు వరుసలో ఉన్నారు. ఇతను పార్టీకి అత్యంత విధేయులు. ముఖ్యంగా సౌమ్యులు. అందరినీ కలుపుకుపోయే స్వభావం కలిగిన సహృదయులు. ఇతనికి ఆ పదవి తప్పక వరించి నట్లే. అయితే ఇదే పదవికి రాయంపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు రేగాటి నాగరాజు ఆశావహుల జాబితాలో ఉన్నారు. కాగా ఇతనికి గతంలో మార్కెట్ యార్డు పదవి వరించింది. అయితే ఆయన కేవలం స్వల్ప కాలం ఆ పదవిలో కొనసాగారు. ఈ కారణంగా తిరిగి ఆ పదవి తనకే కావాలని ఆకాంక్షిస్తూ బెట్టు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ పదవిని కాకుండా పెన్నహోబిలం పాలకమండలి చైర్మన్ హోదా అప్పగించే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గ సమాచారం. ఇక మూడవ పదవి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్. ఈ పదవి ఉరవకొండ పట్టణానికి చెందిన మాజీ ఏపీఎస్ఆర్టీసీ కండక్టర్ సీనియర్ టిడిపి నాయకులు ఏళ్ల తిమ్మప్ప కు వరిస్తోందని బహుళ ప్రచారం సాగుతోంది. ఆ పదవికి ఆయన యోగ్యులు కాగా పార్టీ అభివృద్ధి కోసం ఉద్యోగ విధుల్లో ఉన్నప్పటి నుంచి, విశ్రాంతి పొందినప్పటి నుంచి నేటి వరకు ఎలాంటి అరమరికలు లేకుండా సేవలందిస్తున్నారు. ఏళ్ల తిమ్మప్ప కు పదవి భరిస్తే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. గతంలో ఇదే పదవిని పాత పేటకు చెందిన తూర్పుంటి ఏళ్ల శంకరప్ప పొందారు. ఒకవేళ ఏళ్ల తిమ్మప్పకు ఆ పదవి భరిస్తే వన్నె తెస్తారు. సేవ చేస్తారు. ఇవే కాకుండా సింగల్ విండో అధ్యక్ష పదవి కోసం ఆశావహుల్లో అంతర్గత తీవ్ర పోటీ ఉంది. అయితే అధిష్టానం మాటే శాసనం. ఎవరికి ఎప్పుడు ఏ పదవి ఇవ్వాలి ఏ కార్యకర్తల ను ఏ స్థాయి నుంచి ఏ స్థాయికి తీసుకువెళ్లాలనేది సర్వం బాగా తెలిసిన పయ్యావుల సోదరుల నిర్ణయాధికారం పై ఉంది. ఆశావహులు త్వరలో పదవులు దక్కించుకోవడానికి గెట్ రెడీ!.

## అఖిలభారత యాదవ మహా సంఘం వారి శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**మార్కాపురం ఆగస్టు 16:-** శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా మార్కాపురం నెహ్రూ బజార్ షిరిడి సాయిబాబా మందిరంలో అఖిలభారత యాదవ మహా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఉట్ల పండుగ ఉత్సవాలు. గత 27 సంవత్సరాలుగా యాదవ సంఘం ప్రముఖులు, శ్రీశైలం యాదవ సత్ర మాజీ అధ్యక్షులు పిన్నిక గంగయ్య గారికి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నటువంటి ఈ కృష్ణాష్టమి వేడుకలలో మార్కాపురం పట్టణంలోని యాదవ సంఘం శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. కృష్ణాష్టమి వేడుకల్లో కాటంరాజు దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ డివిజన్ యాదవ, సంఘం ప్రముఖులు బత్తుల పెద్ద అల్లూరయ్య యాదవ్,యువత అధ్యక్షులు పిన్నిక శివకుమార్ యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్ గోసు అమర్నాథ్ యాదవ్ రమేష్ యాదవ్ బోసు శశాంక్ యాదవ్ లతోపాటు ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు. ఉత్సవంలో పాల్గొన్న ప్రథమ బహుమతి సాధకులు పిన్నిగా శివకుమార్ యాదవ్ కు 750 రూపాయలు, ద్వితీయ బహుమతి 500 రూపాయలు ఆలయ కమిటీ సభ్యుడు, 300 రూపాయలు మూడో బహుమతిగా మరియు కన్సోలేషన్ బహుమతిగా వంద రూపాయలు ఇద్దరు యాదవ యువకులకు అందించడం జరిగింది...


## నేమకల్లు ఆంజనేయునికి భారీ గజమాలతో ప్రత్యేక పూజలు


**● నేడే అంజన్న బ్రహ్మరథోత్సవం**



**బొమ్మనహల్ ఆగస్టు 16:-**మండల పరిధిలోని,నేమకల్లు గ్రామంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన.ఆంజనేయస్వామి ఆలయంలో.శ్రావణమాసం శుభ సందర్భంగా చివరి శనివారం కావటంతో.ఆంజనేయస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడానికి.నలుమూల ప్రాంతాల నుంచి భక్తాదులు పోటెత్తారు.ఆంజనేయునికి రకరకాల గజమాలాలతో స్వామివారిని అలంకరించారు. ఉదయం నుంచి కూడ అర్చకులు స్వామివారికి వేదమంత్రాలతో హోమాలు చేస్తూ.సువర్ణ కిరీటంతో. స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు,ఈ శ్రావణ మాసం సంధర్భంగా. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేయుచున్న భక్తాదులందరికీ, ఉచిత అన్నదాన ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.అదేవిదంగా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విచ్చేస్తున్న.భక్తాదులకు ఎలాంటి అవాంఛనీయ ఇబ్బందులు జరగకుండా.మండల సబ్ ఇన్స్పెక్టర్ నభిరసుల్.వారి సిబ్బందితో కలసి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,అన్నదాన కమిటీ, సభ్యులు.ధర్మకర్తలు.ఆలయ సిబ్బంది.గ్రామస్తులు.భక్తాదులు పాల్గొన్నారు

## కానిస్టేబుల్ విష్ణు భగవాన్ సుభాష్ చంద్రబోస్ ఐకాన్ అవార్డుకు ఎంపిక



**యాడికి ఆగస్టు 16 :-** యాడికి మండలంయాడికి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న విష్ణు భగవాన్ కు సుభాష్ చంద్రబోస్ ఐకాన్ అవార్డుకు ఎంపిక కావడంతో కానిస్టేబుల్ విష్ణు భగవాన్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పురాతన నాణెముల సేకరణలో విశేషమైన ప్రతిభను కనబరచి భారతీయ చారిత్రక నాణెములను సేకరించి వాటిని విజ్ఞానం నిమిత్తం వివిధ ప్రాంతాలలో ఉచిత ప్రదర్శనలు నిర్వహించినందుకు గాను ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్ రాజ్ కు చెందిన జీవన్ జాగృతి ఆర్గనైజేషన్ వారు పుర ప్రజలు విద్యార్థిని విద్యార్థులకు విజ్ఞానం నిమిత్తం వివిధ పాఠశాలలో కళశాలలో నాణెముల ప్రదర్శనలు నిర్వహించి అందరిని చైతన్య పరిచినందుకు గాను స్వాతంత్ర్య దినోత్సం రోజున సుభాష్ చంద్రబోస్ ఐకాన్ అవార్డు 2025 కు ఎంపిక చేయడం జరిగింది తెలుగు రాష్ట్రాలలో మొదటి సారిగా అవార్డు ను అందుకోవడం చాలా సంతోషంగా ఉంది ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో 14 సార్లు అంతర్జాతీయ స్థాయి లొ 2 సార్లు పురాతన నాణెముల ప్రదర్శనలో అవార్డులను అందుకున్నాను.పూర్తి సహకారాన్ని అందించిన మా కుటుంబ సభ్యులకు, ఉన్నతాధికారులకు, నా సహచర ఉద్యోగులకు, యాడికి పుర ప్రజలకు, పత్రికా విలేకరులకు అందరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## రహదారి భద్రత పై వాహనదారులకు అవగాహన

**కడప ఆగస్ట్ 16:-**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఉత్తర్వుల మేరకు, జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా లో వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు




**ఉరవకొండ ఆగస్టు 16:-** శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని ఉరవకొండలో శనివారం చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణతో విశేషంగా ఆకట్టుకున్నారు. శ్రీ కృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడ్డారు.కృష్ణుడు గోపికల వేషధారణలో అలరి ంచారు. సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా వుట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల వేషధారణ చూసివారితల్లిదండ్రులు ఆనందాలు పంచుకున్నారు.

## త్రైత్ర సిద్ధాంత ఉరవకొండ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**ఉరవకొండ ఆగస్టు 16:-** త్రైత్ర సిద్ధాంత కమిటీ ఆధ్వర్యంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలను ఉరవకొండ వాటర్ ఆఫీస్ దగ్గర జరిగాయి శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థి జేఏసీ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు సాకే పురుషోత్తం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణాష్టమి విశిష్టత గురించి విపులీకరించారు ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు వై. వీరేంద్ర సోమశేఖర్ రామాంజనేయులు పెద్ద వీరేష్ సాకే మహేంద్ర వై శివరాజ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నుతల పల్లిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు



**లింగాల ఆగస్ట్ 16:-** లింగాల మండల పరిధిలోని రామన్నుతల పల్లె గ్రామ0లో శనివారం ఘనంగా శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. జన్మాష్టమి పురస్కరి ంచుకొని, ఆ గ్రామంలో వేదమంత్రాలతో, స్వామివారికి అభిషేకం అర్చన అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు, యువకులు విద్యార్థులు, చిన్నపిల్లలు, శ్రీకృష్ణ, గోపిక, వేషధారణలో, ఉట్టి కొట్టారు, ఉట్టి కొట్టు, కార్యక్రమంలో పెద్దలు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం వేళలో మేళా తాళాలతో ఘనంగా కోలాటాల నడుమ స్వామివారిని, గ్రామోత్సవం, నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులందరూ పాల్గొన్నారు


### బిజెపి జిల్లా కార్యదర్శిగా నియామకం చేసినందుకు ధన్యవాదాలు తెలిపిన తడిసిన మల్లారెడ్డి

**యాదాద్రి ఆగస్ట్ 16:-**యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో శుక్రవారం (తేదీ:15-08-2025)రోజున బీజేపీ జిల్లా కార్యదర్శిగా తడిసిన మల్లారెడ్డిని నియమిస్తూ ఇచ్చిన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నాపైన నమ్మకంతో జిల్లా కమిటీలో చోటు కల్పించిన జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ కి ధన్యవాదాలు చెప్పిన మల్లారెడ్డి. అదే విధంగా పార్టీ సిద్ధాంతంకి కట్టుబడి పని చేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేస్తాం అన్నారు. నా నియామకంకి సహకరించిన జిల్లా ,రాష్ట్ర, మండల నాయకులకి ధన్యవాదాలు తెలిపిన తడిసిన మల్లారెడ్డి.



# రక్తి కట్టని నేతల రాజకీయ డ్రామాలు !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడివడ్డాక లెక్కలు తీస్తే రెండు రాష్ట్రాల్లోనూ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారే తప్ప..సమస్య గురించి మాట్లాడడం లేదు. అప్పులు తీర్చే విధమేమిటో చెప్పడం లేదు వేలకోట్లు వడ్డీలకు చెల్లిస్తున్నారు తప్ప, దుబారా అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. దుబారా నేతల జీతాలు, విమానాలు, హెలికాప్టరల్ ఖర్చు కింద ఉంది. అలాగే ఉచిత పథకాల కిందా పద్దు ఉంది. ఇవన్నీ అరికట్టకుండా ఐదేళ్లు పాలించినా అప్పులుపెరుగుతాయే తప్ప తగ్గవని గుర్తించాలి. ప్రజలు కూడా ఉచితాలకు అలవాటు పడితే మనమీదే భారం పడుతుందని గమనించాలి. ఇకపోతే ఎపిలో చంద్రబాబు అమరావతి, పి-4 అంటూ పరుగులు తీస్తున్నారు. అమరావతిలో ఉన్న భూమి చాలదన్నట్లు మరో 45 వేల ఎకరాలకు టెండర్ పెట్టారు. జగన్‌ను విమర్శిస్తూ...మరిన్ని అప్పులు చేసేస్తున్నారు. వడ్డీల భారం ప్రజలకు తప్పడం లేదు. గమ్మత్తు ఏంటంటే రెండు రాష్ట్రాల్లో కూడా ఇదే పద్దతి కొనసాగుతోంది. అప్పులు తేవడం, వడ్డీలు కట్టడం ఇదే పాలనగా సాగుతోంది. సకాలంలో జీతాలు చెల్లించడం కూడా ఘనకార్యంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాజకీయంగా ఎదురుదాడితో నిరంతరం విమర్శలకు పదను పెడుతున్నారు. ఎపిలో జగన్‌ను విమర్శించడంతోనే టిడిపి నేతల కాలం గడిచిపోతోంది. పెన్షన్లు పెంచాం, స్త్రీశక్తి పథకం అమలు చేశాం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసాం అన్న నినాదం మార్మోగుతోంది. పులివెందుల విజయంతో బ్రహ్మాండం ద్దలు అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్టు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారని సమాచారం. జగన్‌ను రాజకీయంగా అణగదొక్కితేనే టిడిపి నిలుస్తుంది. అందుకే పులివెందులలో నానా డ్రామాలు ఆడారు. జగన్ అధికారంలో ఉండగా అంతకుమించి అన్నట్లుగా వ్యవహరించారు. ఇప్పుడు టిడిపికి సమయం వచ్చింది.




ఈ క్రమంలో సింగపూర్ పర్యటన తరవాత తాను వారిని బాబు దువ్వి, క్షమాపణలు కూడా చెప్పానన్న రీతిలో చంద్రబాబు వివరణ ఇచ్చుకున్నారు. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు- ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారనేది త్వరలో తేలనుంది. అయితే జగన్ వర్సెస్ కూటమి అన్నట్లుగా ఎపి రాజకీయాలు సాగుతున్నాయి. చెల్లి షర్మిల కూడా సమయం చిక్కినప్పుడల్లా అన్న జగన్‌పై చిర్రున లేస్తున్నారు. మొత్తంగా జగన్‌కుకాలం కలిసి రావడం లేదు. ఇదిలావుంటే ఇక తెలంగాణలో బిసి రిజర్వేషన్ల రాజకీయం నడుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసే వరకు ఇదే నడుస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. బిసి బిల్లు గట్టెక్కక పోవడానికి బిఆర్‌ఎస్, బిజెపిలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కుమ్మక్కయ్యిందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్క య్యిందని బిఆర్‌ఎస్ ఆరోపిస్తోంది. మొత్తంగా తమాషా రాజకీయాలు నడిపిస్తున్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్‌ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. మొత్తంగా రాజకీయంగా మైలేజీ కోసం మూడు రాజకీయ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. బిసి రిజర్వేషన్ లెక్కలు తేలేలా లేవు. స్థానిక ఎన్నికలకు కేవలం పార్టీపరంగా రిజర్వేషన్లను అమలు చేసుకోక తప్పదు. ఇదిలావుంటే పానకంలో పుడకలా తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. మునుగోడే ముఖ్యం అంటూనే తన మంత్రి పదవి కోరికనుపదేపదే వల్లె వేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయంగా దాడి ప్రారంభంచారు. రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి, మునుగోడులో చతికిల పడి, మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌లో రాడానికి మంత్రి పదవిని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఇప్పుడు మంత్రి పదవి లేకుంటే ఆయన రాజకీయ మనుగడ కష్టంగా మారనుందన్న రీతిలో మాట్లాడుతున్నారు. అయితే మంత్రి పదవి అన్నది రాహుల్ పెట్టే భిక్ష. ఆయన ఒకే చేస్తేనే ఇక్కడ పదవి వస్తుంది. ఇది జగమెరిగిన సత్యం. రాజగోపాల్ ఏదయినా రాహుల్‌తో తేల్చుకోవాలి. కాకా పట్టాల్సింది అక్కడే. ఇక తెలంగాణ రాజకీయాల్లో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్‌ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తున్నది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారు దగ్గరనుంచి అన్నీ గమనిస్తున్నారని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. తమ డ్రామాలను ప్రజలు గుర్తిస్తున్నాని కూడా గమనించాలి. ఇలాగే రాజకీయ డ్రామాలు ఆడితే ఏదో ఒకరోజు ఓప్పుడో ఒకప్పుడు వారు తమ అక్కసు వెళ్లగక్కగ తప్పదు.

---

# సరోగసి పేరుతో శిశు విక్రయాలు

### పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ

### డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి



**హైదరాబాద్,ఆగస్ట్16:** దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ- సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో నమ్రత రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు. ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బులు ఆశచూపి శిశువు విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఆ పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పై విషయాలతో పాటు.. పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు- నమ్రత ఒప్పుకొన్నారు. ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ- సెంటర్‌ను స్థాపించారు. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. తన రెండవ కుమారుడు జయంతికృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు వసూలు చేశారు. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసేవారు. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపారు. ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించారు. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నమ్రత మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చారు. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. - టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా..నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్ సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ కరుణ కీలకంగా వ్యవహరించారు. అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేసేవారు. సరోగసి కేస్ షీట్లు- మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచేవారు. కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సులో వీటిని భద్రపరిచారు. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని హామీఇ÷-చారు. అక్కడే తేడా కొట్టడంతో డొంకంతా కదిలింది.

# యువతకు వల వేసిన బీహార్ సిఎం

### కోటి ఉద్యోగాల ఆశ చూపెడుతూ ప్రకటన

### మరోమారు అధికారమే లక్ష్యంగా కొత్త ఎత్తుగడ



**పాట్నా,ఆగస్ట్16:** బీహార్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి కూడా తానే ముఖ్యమంత్రి అవ్వాలని, తమ పార్టీనే మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలని నితీష్‌కుమార్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే కొన్ని కీలక హామీను ఆయన ప్రకటించారు. తాజాగా ఆయన శనివారం బీహార్‌లోని కోటి మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, యువత భవిష్యత్తు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని నిర్ణయించినట్లు- నితీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆయన 2020లో ఇచ్చిన ఏడు హామీల్లో.. యువతకు ఉపాధి కల్పించడం కూడా ఉంది. గతంలో 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు అందిస్తామని ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని నితీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'మేము మరోసారి అధికారంలోకి వస్తే.. కోటి మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించాలని లక్ష్యంగా పెట్టు-కున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కు, స్వయం ఉపాధి పొందేవారికి ప్రభుత్వం వివిధ సౌకర్యాలను అందించడం ద్వారా ప్రోత్సహిస్తుంది. అలాగే కొత్తగా పరిశ్రమలు స్థాపించడానికి, ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందివ్వడం జరుగుతుంది. ప్రత్యేకించి పరిశ్రమలను ప్రోత్సహించడానికి వాటికందించే మూలధన సబ్సిడీ, వడ్డీ సబ్సిడీ, జిఎస్‌టి కోసం అందించే ప్రోత్సాహక మొత్తాన్ని రెట్టింపు చేస్తాం. పరిశ్రమల స్థాపనకు అన్ని జిల్లాల్లో భూమిని అందిస్తాం. అలాగే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు భూమిని ఉచితంగా అందిస్తాం అని నితీష్ కుమార్ తెలిపారు. బీహార్ యువత ఎంతో నైపుణ్యం కలిగినవారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం.. వారి భవిష్యత్తు భద్రత కోసం చర్యలు తీసుకోవడం అవసరం అని నితీష్ కుమార్ పేర్కొన్నారు.

---

# మానవత్వమా.. ఏదీ నీ చిరునామా

గాజాలో పరిస్థితులు నరకం కంటే అధ్వానంగా మారాయని ఇటీవల రెడ్ క్రాస్ సంస్థకు చెందిన అంతర్జాతీయ కమిటీ చీఫ్ చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలుగా కనిపిస్తున్నాయి. 'గాజా ప్రజలకు మనుషులుగా దక్కవలసిన కనీస గౌరవం కూడా లభించడం లేదు.. అది మనందరి మనస్సాక్షినీ కలచివేయాలి' అంటూ ఆక్రోశించిన ఆమె, పాలస్తీనియన్ల కష్టాలకు ముగింపు పలికేందుకు, ఇజ్రాయెల్ బందీల విడుదలకు ప్రపంచ దేశాలు మరింతగా ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. కానీ, జరుగుతున్నదేమిటి గాజాలో ఏడాదిన్నరగా కొనసాగుతున్న నరమేధాన్ని కళ్లప్పగించి చూడటం తప్ప యుద్ధాన్ని ఆపేందుకు గానీ, విధ్వంసకాండకు పాల్పడుతున్న ఇజ్రాయెల్‌ను కట్టడి చేసేందుకు గానీ ప్రపంచ దేశాలు చేపట్టిన చర్యలు శూన్యం. దరిమిలా, యుద్ధపిపాసిగా మారిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మరింత పేట్రేగిపోతున్నారు.గాజాను తుడిచిపెట్టాలన్న ఏకైక లక్ష్యంతో ఆయన కొనసాగిస్తున్న జనహననానికి అడ్డూ అదుపూ లేకుండాపోతోంది. యుగాలు మారినా, కాలాలు మారినా యుద్ధనీతి అనేది ఒకటి ఉంటుంది. శత్రువు వెన్నుచూపి పారిపోతున్నప్పుడు, చేతిలో ఆయుధం లేనప్పుడు, శరణుజొచ్చినవారిని చంపరాదనేది ఒకప్పటి నియమం. ఈ ఆధునిక కాలంలోనూ ఇలాంటివి లేకపోలేదు. ముఖ్యంగా యుద్ధసమయంలో పాటించవలసిన నియమ నిబంధనలను పేర్కొంటూ 1949 లో జెనీవా ఒప్పందం కొన్ని అదనపు సవరణలతో అమలులోకి వచ్చింది. యుద్ధసమయంలో పాటించవలసిన విధివిధానాలను ఈ ఒప్పందం విడమరచి చెబుతోంది. జనావాసాలపై దాడులు చేయకూడదని, చేతికి చిక్కిన శత్రువును చిత్రహింసల పాల్జేయరాదని, బందీలపై ఎలాంటి వైద్య, శాస్త్రపరమైన ప్రయోగాలు చేయరాదని%ొ% ఇలా ఎన్నో నిబంధనలు ఈ ఒప్పందంలో చోటుచేసుకున్నాయి. జెనీవా ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలన్నీ వీటిని తూచ తప్పకుండా పాటించవలసిందే.కానీ, ఈ ఒప్పందంపై సంతకం చేసిన ఇజ్రాయెల్ మాత్రం వాటిని ఉద్దేశపూర్వకంగా కాలరాస్తోంది. గాజాలో ఆహారం కోసం సహాయ పంపిణీ కేంద్రాలవద్దకు వెళ్తున్న అన్నార్తులపై కాల్పులు జరిపి, 25 మంది అమాయకులను పొట్టనబెట్టుకోవడం ఇందుకు తాజా ఉదాహరణ. ఈ తరహా కాల్పులలో ఇప్పటికే వెయ్యి మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. హమాస్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం మొదలయ్యాక గాజాలో ఇప్పటివరకూ 70వేల మందికి పైగా కన్నుమూసినట్లు పత్రికలు, వార్తాప్రసార సాధనాలు ఘోషిస్తున్నాయి. ఇక, ఇజ్రాయెల్ దాడుల్లో క్షతగాత్రులైనవారి సంఖ్య లక్షల్లోనే ఉంటుందంటే అతిశయోక్తి కాదు. అంతర్జాతీయ



మానవతావాద సంస్థలు అందించే సహాయంపైనా నిన్నమొన్నటివరకూ ఆంక్షలు విధించిన ఇజ్రాయెల్, ఇప్పుడు కనికరించి, అందుకు సరేనన్నా, హెలికాప్టర్లలోంచి జారవిడుస్తున్న ఆహార పొట్లాలకోసం పరుగెడుతున్నవారిని కాల్చి చంపుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతోంది.నాలుగు రోజుల క్రితం గాజాలోని అల్ షిఫా ఆసుపత్రిపై బాంబు దాడులు జరిపి, ప్రముఖ వార్తాసంస్థ అల్ జజీరాకు చెందిన నలుగురు జర్నలిస్టులను పొట్టనబెట్టుకుంది. పాత్రికేయుల ప్రాణాలు తీసినందుకు క్షమాపణ చెప్పవలసిందిపోయి, ఆ నలుగురిలో ఒకరు హమాస్ ఉగ్రవాది అంటూ బురదజల్లడం నెతన్యాహు ప్రభుత్వానికే చెల్లింది. పైపెచ్చు, హమాస్‌ను పూర్తిగా నిర్వీర్యం చేయడం మినహా తమకు మరో మార్గం లేనందున దాడులు తీవ్రతరం చేశామని, ఈ విషయాన్ని అగ్రరాజ్యాధినేత ట్రంప్ మహాశయుడికి కూడా చేరవేశామన్న నెతన్యాహు ప్రకటనను గమనిస్తే, ట్రంప్ పచ్చజెండా ఊపిన పిమ్మటే అల్ జజీరా జర్నలిస్టులను ఇజ్రాయెల్ హతమార్చిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉక్రెయిన్ పై రష్యా అధినేత సాగిస్తున్న దమనకాండను పదేపదే ఖండిస్తున్న ట్రంప్, గాజాపై తన మిత్రదేశమైన ఇజ్రాయెల్ చేస్తున్న దుర్మార్గాలపై నోరు మెదపకపోవడం శోచనీయం.తాను అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టడానికి ముందే రష్యా -ఉక్రెయిన్, ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాలు ఆగిపోవాలని, లేదంటే ఊరుకోననీ బీరాలు పలికిన పెద్దమనిషి, ఈ ఏడు నెలలుగా చేసిందేమీ లేకపోగా నోబెల్ శాంతి బహుమతి తనకు దక్కడం లేదని ఆక్రోశించడాన్ని చూసి ప్రజాస్వామికవాదులు ముక్కున వేలేసుకుంటున్నారు. అంతర్జాతీయంగా ఒప్పందాలు, ఒడంబ డికలు ఎన్ని కుదిరినా, వాటిని కాలరాచే దేశాలపై పకడ్బందీ చర్యలు లేనప్పుడు అవి వృథా అనే చెప్పాలి. జెనీవా ఒప్పందాన్ని పాటించకపోతే ఐక్యరాజ్యసమితికి ఫిర్యాదు చేయవచ్చు. కానీ ఇప్పుడు ఆ సంస్థే ఉత్సవ విగ్రహంగా మారింది. ఐక్యరాజ్య సమితి చేసే విజ్ఞాపనలకు, ఆదేశాలకు ఏమాత్రం విలువ లేదని తాజా యుద్ధాలు చెప్పకనే చెబుతున్నాయి. మరోవైపు సంక్షోభ సమయాలలో ప్రపంచ దేశాలకు పెద్దన్నగా నిలబడి, మధ్యవర్తిత్వం నెరిపే అమెరికా.. ట్రంప్ పగ్గాలు చేపట్టాక ఫక్తు వ్యాపార సంస్థగా మారిపోయింది. ఈ నేపథ్యంలో గాజావాసులకు దిక్కెవరు

## శాంసన్‌ను ట్రేడింగ్‌లో తీసుకునేందుకు

# ఆసక్తి కనబరుస్తున్న కేకేఆర్

2026 ఐపీఎల్ ట్రేడింగ్ హీట్ ఇప్పట్నుంచే మొదలైనట్లు కనిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్ స్టార్ ప్లేయర్ సంజు శాంసన్ ఆ ఫ్రాంచైజీని విడిచిపెట్టేందుకు రెడీ అయ్యాడంటూ కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అతడిని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ట్రేడ్ చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ రేస్‌లోకి మరో ఫ్రాంచైజీ వచ్చింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు శాంసన్‌ను ట్రేడింగ్‌లో తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. 2024లో జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టిన శ్రేయస్ అయ్యర్‌ను కేకేఆర్ గతేడాది వదులుకుంది. దీంతో 2025 ఎడిషన్‌లో అజింక్యా రహానే కెప్టెన్సీలో కోల్‌కతా బరిలోకి దిగింది. కానీ, ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. అందుకే కేకేఆర్ ఫ్రాంచైజీ కెప్టెన్ కోసం చూస్తోంది. ఈ క్రమంలోనే శాంసన్‌ను తీసుకుంటే కెప్టెన్ సమస్య తీరిపోతుందని భావిస్తోంది. అందుకే రాజస్థాన్‌కు కోల్‌కతా భారీ ఆఫర్ కూడా ఇచ్చిందని సమాచారం. శాంసన్ ఒక్కడిని ఇస్తే, అతడికి బదులుగా తమ జట్టులో నుంచి ఇద్దరు ప్లేయర్లను ఇచ్చేందుకు కేకేఆర్ ఓకే చెప్పిందని తెలుస్తోంది. 2024 మెగావేలానికి ముందు రాజస్థాన్ శాంసన్‌ను రూ.18 కోట్లకు అట్టిపెట్టుకుంది. ఇప్పుడు అతడిని ట్రేడింగ్‌లో వదులుకోవాలనుకుంటే, అంత మొత్తానికి సరిపడేంత ఆటగాళ్లనే తీసుకోవాలి. ఈ నేపథ్యంలో శాంసన్‌ను ఇచ్చేసి, చెన్నై నుంచి రవీంద్ర జడేజా లేదా శివమ్ దూబెను తీసుకుంటామని అడిగిందట. కానీ సీఎస్కే మేనేజ్‌మెంట్ దానికి నో చెప్పిందట. ఇక ఇప్పుడు కేకేఆర్ ఆఫర్ మాత్రం రాజస్థాన్‌కు కలిసొచ్చేలా ఉంది. తమకు ఇద్దరు ఆటగాళ్లతోపాటు ఇంకా క్యాష్ కూడా వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే కోల్‌కతా రఘువంశీ, రమణ్‌దీప్ సింగ్‌ను వదులుకోవాలని అనుకుంటుందట. గత మెగావేలంలో రమణ్‌దీప్‌ను రూ.4 కోట్లకు, రఘువంశీని రూ.3 కోట్లుకు కొనుగోలు చేసింది. అంటే వీళ్ల విలువ రూ.7 కోట్లే. ఈ లెక్కన కేకేఆర్ ఆఫర్‌కు రాజస్థాన్ ఓకే చెబితే, ఇద్దరు ప్లేయర్లతోపాటు రూ.11 కోట్ల క్యాష్ కూడా రిటర్న్ వస్తుంది. అలా శాంసన్‌ను తీసుకొని అతడికే కేకేఆర్ కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చే అవకాశాలు



ఉన్నాయి. అలాగే జట్టులో వికెట్ కీపర్ కొరత కూడా ఉంది. కాబట్టి అది కూడా సంజుకు కలిసొచ్చే అంశమే. అలాగే ఆర్ఆర్‌కు ఫినిషర్ అవసరం ఉంది. అందుకే రమణ్‌దీప్ సింగ్ లేదా రఘువంశీని తీసుకొని బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉందనేది విశ్లేషకుల అంచనా. రమణ్‌దీప్ బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్ కూడా చేయడం ఎక్స్ ట్రా క్వాలిఫికేషన్. అందుకే రాజస్థాన్ ఈ ట్రేడింగ్‌ను తెలివిగా వాడుకోవాలి ప్లాన్ చేస్తుందట! చెన్నై సూపర్ కింగ్స్ కూడా శాంసన్‌ను తీసుకోవాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టులో రవిచంద్రన్ అశ్విన్ కూడా తనను వదిలేయాలని సీఎస్కేకు రిక్వెస్ట్ చేశాడట. ఈ క్రమంలోనే అశ్విన్‌ను ఇచ్చి శాంసన్‌ను చెన్నై తీసుకునే అవకాశాలు ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఏదేమైనా దీనిపై క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే!

## పాక్ సీనియర్

# క్రికెటర్ల జీతాలు కట్!!

పాకిస్థాన్ క్రికెట్ జట్టు ఆటతీరు రోజు రోజుకు దిగజారిపోతోంది. గత కొద్ది రోజులుగా పేలవ ప్రదర్శనలతో సిరీస్‌లను కోల్పోతుంది. రీసెంట్‌గా వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ కోల్పోయింది. ఆటగాళ్ల పేలవ ప్రదర్శనతో తరచూ వైఫల్యాలు ఎదురవుతుండడంతో పాక్ క్రికెట్ బోర్డు సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి పీసీబీ సిద్ధమవుతోంది. జట్టులో సీనియర్ క్రికెటర్ల జీతాలను బోర్డు త్వరలోనే తగ్గించబోతోందని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం పీసీబీ కాంట్రాక్టులు ఉన్న ఆటగాళ్లకు భారీ మొత్తంలోనే చెల్లిస్తుంది. గతేడాది జీతాలు కూడా పెంచింది. బాగా ఆడేగాలా ప్రోత్సహకాలు అందిస్తుంది. కానీ, ఆటగాళ్ల తీరు మాత్రం పేలవంగానే సాగుతోంది. ముఖ్యంగా గత రెండేళ్లుగా ప్రపంచ వేదికల్లో పాకిస్థాన్ ప్రదర్శన చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. సిరీస్ సిరీస్‌కూ గ్రాఫ్ పడిపోతుంది. దీంతో కాంట్రాక్ట్ ఆటగాళ్ల ఒప్పందం నుంచి కేటగిరీ ఎ లోని ప్లేయర్ల శాలరీల్లో కోత పెట్టాలని బోర్డు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సెంట్రల్ కాంట్రాక్ట్‌లో ఉన్న ప్లేయర్లకు రెవెన్యూలో 3 శాతం ఇస్తున్నారు. దీంతో ప్లేయర్లకు భారీ మొత్తంలో ప్రస్తుతం శాలరీలు అందుతున్నాయి. కానీ ఈ రెవెన్యూ షేర్‌ను నిలిపివేయాలని పాక్ బోర్డు ఆలోచన చేస్తుంది. ఇది జరిగితే, సీనియర్ ఆటగాళ్ల సంపాదన తగ్గిపోతుంది. ఇందులో బాబర్ అజామ్, రిజ్వాన్ వంటి స్టార్ ప్లేయర్లు శాలరీలు తగ్గవచ్చు! బోర్డు ఒప్పందం ప్రకారం ఒక ఆటగాడికి టెస్టు మ్యాచ్‌కు రూ. 12 లక్షలు లభిస్తుంది. అలాగే వన్డే మ్యాచ్‌కు రూ. 6 లక్షలు, టీ20కి రూ. 4 లక్షలు చెల్లిస్తున్నారు. దీంతో ఏ కేటగిరీలోని క్రికెటర్లకు ప్రతినెలా రూ.



6.57 లక్షల పాకిస్థానీ రూపాయలు ఇస్తారు. ప్రస్తుతం బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ ఇద్దరే ఈ కేటగిరీలో ఉన్నారు. ఒకవేళ ఐసీసీ రెవెన్యూ వాటాను తొలగిస్తే, ఈ ఇద్దరు ఆటగాళ్లు ఎక్కువగా నష్టపోతారు. అయితే కొన్నినెలలుగా %ాజదీ% ఆటగాళ్లపై ఖర్చును పెంచింది. గత సంవత్సరంతో పోలిస్తే రిటైనర్‌షిప్ బడ్జెట్ కూడా పెరిగింది. కానీ, ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులను మాత్రం పెంచేలేదు. అదే సమయంలో బోర్డుకు ఆదాయం మాత్రం పెరగలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్‌లో జరగడం వల్ల పీబీసీ కొంత వరకూ ఆదాయం కోల్పోయిందనే చెప్పాలి. ఈ టోర్నీలో భారత్ తమ మ్యాచ్‌లు హైబ్రిడ్ మోడ్‌లో ఆడింది. తాజాగా పాక్, విండీస్ పర్యటనలో మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ కోల్పోయింది. విండీస్‌పై వన్డే సిరీస్ కోల్పోవడం పాక్‌కు 34ఏళ్ల తర్వాత తొలిసారి ఇదే. ఈ సిరీస్‌లో పాక్ తొలి మ్యాచ్‌లో నెగ్గినా, తర్వాత రెండు వన్డేల్లో ఓడి సిరీస్ కోల్పోయింది. ఇలా రెండేళ్లుగా ఆటగాళ్ల ప్రదర్శన పడిపోవడమే జీతం తగ్గించడానికి అతిపెద్ద కారణంగా తెలుస్తుంది. ఈ ఏడాది పాకిస్థాన్ మూడు టెస్టు మ్యాచ్‌లు ఆడగా అందులో ఒక టెస్టులోనే నెగ్గింది. ఇక 11 వన్డేలు ఆడితే 2 మ్యాచ్‌ల్లోనే విజయం సాధించారు. ఇక టీ20ల్లోనూ అదే ప్రదర్శన కనబర్చారు. 2025లో పాక్ ఇప్పటివరకు 14 మ్యాచ్‌లు ఆడింది. అందులో 7 మ్యాచ్‌లు నెగ్గగా, మరో 7 మ్యాచ్‌లు ఓడింది. ఇక రీసెంట్‌గా బంగ్లాదేశ్, వెస్టిండీస్‌పై ఓటమి పీసీబీని మరితం కోపానికి గురి చేసింది.

## ఆసియా కప్‌లో గిల్‌కు

# నో ఛాన్స్!

2025 ఆసియా కప్‌కు సమయం దగ్గరపడుతోంది. సెప్టెంబర్ 9న ఈ టోర్నీ ప్రారంభమై, 28న ఫైనల్‌తో ముగుస్తుంది. ఈ టోర్నీకి యూఏఈ వేదిక కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అటు సెలక్టర్లకు సైతం జట్టు ఎంపిక సవాల్‌గా మారనుంది. దీంతో జట్టు ఎలా ఉండనుంది ఎవరెవరు చోటు దక్కించుకోనున్నారు అవేవి ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో ఆసియా కప్‌కు టీమ్‌ఇండియా జట్టును ప్రకటించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో చోటు దక్కకపోవచ్చని క్రీడా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఇటీవల ముగిసిన అండర్సన్- తెండుల్కర్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై గిల్ అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్‌లో అతడే టాప్ స్కోరర్. నాలుగు సెంచరీలు సహా 754 పరుగులు చేశాడు. అటు రోహిత్ రిటైర్మెంట్ తర్వాత కెప్టెన్ నియమితుడైన గిల్, సారథిగానూ ఆకట్టుకున్నాడు. అలా బ్యాటర్‌గా, కెప్టెన్‌గా రాణించినా గిల్‌కు ఆసియాకప్‌లో మాత్రం ఆడే అవకాశం దక్కకపోవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం టీమ్‌ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్. అతడి సారథ్యంలో గత కొన్ని సిరీస్‌ల్లో టీమ్‌ఇండియా రాణిస్తోంది. అందుకే టీ20 జట్టులో ప్రయోగాలు చేయడానికి బీసీసీఐ సెలెక్టర్లు మొగ్గు చూపడం లేదట. టీ20ల్లో అభిషేక్ శర్మ, సంజు శాంసన్ రాణిస్తున్నారు. ఈ జోడీ అద్భుత ఆరంభాలు అందిస్తుంది. అందుకే ఓపెనింగ్ జోడీని సెలెక్టర్లు మార్చే సాహసం చేయడం లేదని తెలుస్తోంది. మిడిలార్డర్ కూడా




పటిష్ఠంగానే ఉంది. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, రింకు సింగ్ ఉన్నారు. దీంతో మిడిలార్డర్‌లో కూడా పోటీ తీవ్రంగా ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్ పేరును ఆసియా కప్ జట్టుకు పరిశీలించకపోవచ్చు! గిల్‌తోపాటు యశస్వీ జైస్వాల్‌కు కూడా మొండి చెయ్యి ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అతడిని ప్రస్తుతం రెడ్ బాల్ క్రికెట్ మీద ఎక్కువ దృష్టి పెట్టమని సెలెక్టర్లు సూచించినట్లు ప్రచారం సాగుతోంది. అలాగే శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్‌కు కూడా ఈ ఆసియా కప్ జట్టులో స్థానం దక్కకపోవచ్చు. కానీ ఈ జట్టు కూర్పుపై క్లారిటీ రావాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే! ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్‌లో సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌తోనే భారత్ జర్నీ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌కు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికకానుంది. తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో హై వోల్టేజ్ మ్యాచ్ ఉంది. ఇక సెప్టెంబర్ 19న అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో ఒమన్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది టీమ్‌ఇండియా. 2026 టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఆసియా కప్‌ను పొట్టి ఫార్మాట్‌లోనే నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. 2023లో వన్డే ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీ ఈసారి టీ20 ఫార్మాట్లో అలరించనుంది. దీంతో స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇందులో ఆడే ఛాన్స్ లేదు.

## కేవలం 22 బంతుల్లోనే

# హాఫ్ సెంచరీ

### - మరోసారి అదరగొట్టిన డెవాల్డ్ బ్రెవిస్

సౌతాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రేవస్ క్రికెట్ ప్రపంచాన్ని ఒక ఊపు ఊపేస్తున్నాడు. ఈ 22 ఏళ్ల యువ ఆటగాడు ఇప్పుడు ఆస్ట్రేలియాపై మూడో టీ20 మ్యాచ్‌లో మరో విధ్వంసక హాఫ్ సెంచరీ సాధించాడు. కేవలం 26 బంతుల్లోనే 53 పరుగులు చేసి, తనదైన స్టైల్లో ఆస్ట్రేలియా బౌలర్లను ఉతికి ఆరేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 6 భారీ సిక్సులు కొట్టడం విశేషం. జూనియర్ ఏబీ డివిలియర్స్ అని పిలుచుకునే బ్రేవస్, ఇదే సిరీస్‌లో ఇంతకుముందు ఓ సెంచరీ కూడా సాధించాడు. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య మూడో, చివరి టీ20 మ్యాచ్ కైర్న్స్ మైదానంలో జరిగింది. ఈ సిరీస్ 1-1తో సమంగా ఉండటంతో, ఈ మ్యాచ్ ఇరు జట్లకు కీలకంగా



మారింది. మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు కేవలం 49 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అలాంటి క్లిష్ట సమయంలో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన బ్రేవస్ మొదట నెమ్మదిగా ఆడాడు. తన మొదటి 10 బంతుల్లో కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఆ తర్వాత గేర్ మార్చి, తర్వాతి 16 బంతుల్లోనే 42 పరుగులు సాధించి తన తుఫాన్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. అతను కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి, ఆస్ట్రేలియాపై అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్‌గా తన రికార్డును తానే అధిగమించాడు. ఈ సిరీస్‌లో ఇంతకుముందు అతను 25 బంతుల్లోనే ఫస్ట్ హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో బ్రేవస్ బ్యాటింగ్ స్ట్రోక్స్‌లో హైలైట్ 10వ ఓవర్. ఆస్ట్రేలియా బౌలర్ ఆరోన్ హార్డీ వేసిన ఆ ఓవర్లో బ్రేవస్ ఒంటరిగా 26 పరుగులు సాధించాడు. ఆ ఓవర్లో ఒక వైడ్ బాల్ కూడా రావడంతో మొత్తం 27 పరుగులు వచ్చాయి. హార్డీ ఓవర్లో మొదటి రెండు బంతుల్లో కేవలం 2 పరుగులు మాత్రమే వచ్చాయి. ఆ తర్వాత బ్రేవస్ వరుసగా నాలుగు సిక్సులు బాది ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు.

## మ్యాక్స్‌వెల్ విధ్వంసకర బ్యాటింగ్



సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన మూడు టీ20ల సిరీస్‌ను ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. శనివారం జరిగిన ఆఖరి టీ20లో గ్లేన్ మ్యాక్స్‌వెల్(36 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో 2 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో మూడు టీ20ల సిరీస్‌ను ఆసీస్ 2-1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 172 పరుగులు చేసింది. బ్రెవిస్(26 బంతుల్లో ఫోర్,6 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. రాసీ వాన్ డెర్ డస్సెన్(26 బంతుల్లో 3 ఫోర్లతో 38 నాటౌట్), రిస్టన్ స్టబ్స్(23 బంతుల్లో 2 ఫోర్లతో 25) రాణించారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్(3/31) మూడు వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్(2/30), ఆడమ్ జంపా(2/24) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్(3/31) మూడు వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్(2/30), ఆడమ్ జంపా(2/24) రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం ఆసీస్ 19.5 ఓవర్లలో 8 వికెట్లకు 173 పరుగులు చేసి గెలుపొందింది. గ్లేన్ మ్యాక్స్‌వెల్‌తో పాటు మిచెల్ మార్ష్(37 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 54) హాఫ్ సెంచరీతో రాణించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో కగిసో రబడా(2/32), క్వెన్ మఫకా(2/36) రెండేసి వికెట్లు తీయగా.. కోర్బిన్ బోచ్(3/26) మూడు వికెట్లు పడగొట్టాడు. చివరి 12 బంతుల్లో ఆసీస్ విజయానికి 12 పరుగుల అవసరం కాగా.. కోర్బిన్ బోచ్ సంచలన బౌలింగ్‌తో ఉత్కంఠ రేపాడు. 19వ ఓవర్‌లో బెన్ ద్వార్షాయిస్(1), నాథన్ ఎల్లిస్(0)లను ఔట్ చేసిన బోచ్ రెండు పరుగులు మాత్రమే ఇచ్చాడు. దాంతో ఆఖరి ఓవర్‌లో ఆసీస్ విజయానికి 10 పరుగులు అవసరమై మ్యాచ్ ఉత్కంఠగా మారింది. కానీ లుంగి ఎంగిడి వేసిన ఆఖరి ఓవర్‌లో మ్యాక్స్‌వెల్ తొలి రెండు బంతుల్లోనే (2, 4 ) 6 పరుగులు రాబట్టాడు. ఆ తర్వాతి రెండు బంతులు డాట్ కావడంతో చివరి రెండు బంతులకు నాలుగు పరుగులు అవసరమయ్యాయి. ఈ క్రమంలో మ్యాక్స్ బౌండరీ బాది విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

## పాండ్యా సన్‌రైజర్స్‌కు

# ఆడాల్సింది

### • మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేయాల్సిందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. ఐపీఎల్ 2012కి ముందు హార్దిక్ పాండ్యా గురించి అప్పటి సన్‌రైజర్స్ హైదరాబాద్ మెంటార్ వీవీఎస్ లక్ష్మణ్‌కు చెప్పానని, కానీ అతను పట్టించుకోలేదన్నాడు. లక్ష్మణ్ తన మాట విని హార్దిక్ పాండ్యాకు అవకాశం ఇచ్చి ఉంటే హార్దిక్ పాండ్యా సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోనే కొనసాగేవాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ కామెంట్రీ ప్యానెల్ నుంచి ఇర్ఫాన్ పఠాన్‌ను బీసీసీఐ తప్పించిన విషయం తెలిసిందే. స్టార్ క్రికెటర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే ఇర్ఫాన్ పఠాన్‌పై వేటు పడినట్లు వార్తలు వచ్చాయి. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను విమర్శించడంతోనే ఇర్ఫాన్ పఠాన్‌పై వేటు పడిందని ప్రచారం జరిగింది. కానీ హార్దిక్ పాండ్యా ఫిర్యాదుతోనే తనను కామెంట్రీ ప్యానెల్ నుంచి తొలిగించారని ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో పఠాన్ స్పష్టం చేశాడు. తనకు హార్దిక్ పాండ్యాకు



ఎలాంటి గొడవలు లేవని, కెరీర్ ప్రారంభంలో అతనికి చాలా అండగా నిలిచానని చెప్పాడు.'క్రికెట్ వ్యాఖ్యాతగా విమర్శించడం మా పని. బాగా ఆడితే కొనియాడటం.. ఆడకపోతే విమర్శించడం కామెంటేటర్లుగా మా బాధ్యత. హార్దిక్ పాండ్యాతో నాకు ఎలాంటి గొడవలు లేవు. నా తర్వాత బరోడా నుంచి వచ్చిన ఆటగాళ్లందరికి మేం అండగా నిలిచాం. దీపక్ హుడా, కృనాల్ పాండ్యా, హార్దిక్ పాండ్యాల్లో ఎవరూ కూడా ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్ మాకు సాయం చేయలేదని చెప్పలేదు. 2012లో హార్దిక్ పాండ్యా గురించి సన్‌రైజర్స్ మెంటార్‌గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌కు చెప్పాను. కానీ ఆయన నా మాట పట్టించుకోలేదు. దాంతో 2012లో హార్దిక్ పాండ్యా అన్‌సోల్డ్‌గా నిలిచాడు. నేను చెప్పిన మాట లక్ష్మణ్ విని ఉంటే హార్దిక్ పాండ్యా సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడేవాడు. హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినప్పుడు అతనికి నేను అండగా నిలిచాను. ముంబై అభిమానుల నుంచి వచ్చిన విమర్శలను తిప్పికొట్టాను. ఇక ఆటగాళ్లను కామెంటేటర్లు విమర్శించడం పెద్ద తప్పే కాదు. ప్రతీ ఆటగాడు విమర్శలు ఎదుర్కొనేవాళ్లే. సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్‌లు కూడా విమర్శలను ఎదుర్కొన్నవారే. కానీ కెప్టెన్సీ విషయంలో హార్దిక్ పాండ్యాపై విమర్శలు సరైనవి కావు.'అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.

# చిరంజీవి బర్త్‌డేకు విశ్వంభర టీజర్ విడుదల

## ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులు




మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో విశ్వంభర భారీ బడ్జెట్ తో వస్తోంది. వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను సోషియో ఫాంటసీ థ్రిల్లర్ గా తీసుకొస్తున్నారు. జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుగుతోంది. త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి భారీ అప్డేట్ రాబోతోంది. మూవీ టీజర్ ను ఇప్పటికే కట్ చేసినట్టు- తెలుస్తోంది. ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు- తెలుస్తోంది. త్వరలోనే రిలీజ్ డేట్ ను ప్రకటించబోతున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ కూడా కంప్లీట్ అయిపోయిందంట. గతంలో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ పై కొన్ని విమర్శలు వచ్చాయి. వీఎఫ్ ఎక్స్ వీక్ గా ఉందనే ప్రచారం జరిగింది. అందుకే ఈసారి ఎలాంటి విమర్శలకు తావు లేకుండా చూస్తున్నారంట.

వశిష్ట అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే మెగా ఫ్యాన్స్ మెచ్చే విధంగా టీజర్‌ను కట్ చేయించినట్టు తెలుస్తోంది. చిరంజీవి కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్లుగా చేస్తున్నారు. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాలో చిరంజీవి పాత కాలం నాటికి వెళ్లే సీన్స్ కూడా ఉంటయాంటున్నారు. వింటేజ్ చిరు లుక్ గురించి ఇప్పటికే చర్చ జరుగుతోంది. కాబట్టి చిరంజీవి లుక్ ఈ సినిమాలో మరింత ఇం-టె-స్ట్ ను పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ టీజర్ తో మెగా ఫ్యాన్స్ ను సంతృప్తి పరిచేసి మూవీపై భారీగా అంచనాలు పెంచాలని చూస్తున్నారు. సెప్టెంబర్ లోనే మూవీ రిలీజ్ అవుతుందనే టాక్ మొన్నటి వరకు నడిచింది. కానీ ఇప్పుడు అక్టోబర్ కు షిఫ్ట్ అయిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

# పూజా హెగ్డేను వెంటాడుతున్న బ్యాడ్‌లక్

ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన పూజా హెగ్డే, ప్రస్తుతం సరైన హిట్ కోసం కష్టాలు పడుతున్నారు. 'అల వైకుంఠపురములో' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆమె నటించిన చాలా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. దీంతో ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి.అల వైకుంఠపురములో' తర్వాత పూజా నటించిన సినిమాలు వరుసగా నిరాశ పరిచాయి. అఖిల్‌తో చేసిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', ప్రభాస్‌తో చేసిన 'రాధే శ్యామ్', విజయ్‌తో చేసిన 'బీస్ట్', రామ్ చరణ్‌తో చేసిన 'ఆచార్య' సినిమాలు బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాయి. తెలుగులోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఆమెకు కలిసి రాలేదు. 'సర్కస్' , దేవా, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' చిత్రాలు కూడా విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రతికూల స్పందన పొందాయి. అంతేకాకుండా, తమిళ నటుడు సూర్యతో చేసిన 'రెట్రో' కూడా నిరాశనే మిగిల్చింది. తాజాగా, ఆమె స్పెషల్ సాంగ్ చేసిన 'కూలీ' చిత్రం కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో 'మోనికా' పాటలో ఆమె డ్యాన్స్ అందరినీ మెప్పించినప్పటికీ, సినిమాలో ఆ పాట ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడంతో ప్రేక్షకులు నిరాశపడ్డారు. దీనిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా జరిగింది. ఈ వరుస పరాజయాలు పూజా హెగ్డే కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఆమెకు ఒక పెద్ద హిట్ ఎంత అవసరమో ఈ పరాజయాలు స్పష్టం చేస్తున్నాయి. ఆమె చేతిలో విజయ్ జన నాయగన్ సినిమా ఒక్కటే ఉంది. మరి భవిష్యత్తులో ఆమె లక్ ఎలా ఉంటుందో చూడాలి.



# రజనీ, అజిత్ ఆఫ్‌స్క్రీన్ గురించి పట్టించుకోరు: మాధవన్

విలక్షణ నటుడు ఆర్. మాధవన్ తన సినీ ప్రయాణం, వ్యక్తిగత సిద్ధాంతాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా తన ఆఫ్‌స్క్రీన్ ఇమేజ్‌కు సంబంధించి సూపర్‌స్టార్ రజనీకాంత్, తన స్నేహితుడు అజిత్ కుమార్‌ల నుంచి ఎంతో స్ఫూర్తి పొందానని ఆయన వెల్లడించారు. నటనకు అవసరం లేనప్పుడు తాను జుట్టుకు రంగు వేసుకోనని, సహజంగా ఉండేందుకే ఇష్టపడతానని స్పష్టం చేశారు.ఓ తాజా ఇంటర్వ్యూలో మాధవన్ మాట్లాడుతూ, "రజనీకాంత్ గారు ఆఫ్‌స్క్రీన్‌లో చాలా సాధారణంగా ఉంటారు, కానీ తెరపై అద్భుతాలు చేస్తారు. నా స్నేహితుడు అజిత్ కూడా అంతే. వారిని చూసి నేను నేర్చుకున్నది ఏమిటంటే, మన ఆఫ్‌స్క్రీన్ ఇమేజ్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను నాలా సౌకర్యంగా ఉంటాను," అని తెలిపారు. తనకు ఎవరితోనూ పోటీ లేదని, తన సామర్థ్యాలతో తనను తాను సవాలు చేసుకుంటూ ముందుకు వెళ్తానని ఆయన పేర్కొన్నారు.అవార్డుల గురించి ప్రస్తావిస్తూ, వాటి కంటే ప్రేక్షకుల అభిమానమే తనకు గొప్పదని మాధవన్ అన్నారు. "నలభై ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నా అవార్డులు రాలేదని కొందరు అనొచ్చు. కానీ నాకు వాటితో పనిలేదు. చిత్ర పరిశ్రమలో నా కన్నా గొప్ప నటులు ఎందరో ఉన్నారు. వారికి కూడా సరైన గుర్తింపు దక్కలేదు. దిలీప్ కుమార్ లాంటి మహానటుడికే జాతీయ అవార్డు రాలేదు" అని గుర్తుచేశారు.ఇన్నేళ్ల కెరీర్‌లో తనకు మంచి పాత్రలు లభించడమే సంతోషాన్నిస్తుందని మాధవన్ తెలిపారు. ఇటీవల ఆయన నటించిన 'ఆప్ జైసా కోయి' చిత్రం విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో 40 ఏళ్ల పెళ్లికాని యువకుడి పాత్రలో ఆయన నటనకు మంచి ప్రశంసలు దక్కాయి.



# బెంగాల్ ఫైల్స్ ట్రైలర్ విడుదల




ది కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి వివాదాస్పద చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ది బెంగాల్ ఫైల్స్. ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది. అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటు-లు కీలక పాత్రల్లో నటించారు.

# 'ఓజీ' నుంచి ప్రియాంక లుక్ విడుదల

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ఓజీ' నుంచి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్‌ను శనివారం చిత్ర బృందం అధికారికంగా విడుదల చేసింది. ఈ చిత్రంలో ఆమె 'కన్మణి' అనే పాత్రలో కనిపించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ పోస్టర్‌కు అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది.'రన్ రాజా రన్', 'సాహో' చిత్రాల ఫేమ్ సుజీత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కల్యాణ్‌ను మునుపెన్నడూ చూడని శక్తివంతమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో చూపించబోతున్నారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ 'ఓజాస్ గంభీర' అనే పాత్రలో నటిస్తుండగా, ఆయన సరసన ప్రియాంక అరుల్ మోహన్ నటిస్తున్నారు. తాజా పోస్టర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. భారీ తారాగణంతో, ఉన్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.







# త్వరలో ఆఫ్రికాకు రాజమౌళి

## అక్కడే కీలక సన్నివేశాల చిత్రీకరన

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాపై ఆసక్తికరమైన అప్‌డేట్స్ వచ్చాయి. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి స్వయంగా ఈ సినిమా గురించి కొన్ని విషయాలు వెల్లడించారు. కేవలం కొన్ని ప్రెస్ మీట్‌లు లేదా అప్‌డేట్స్ ద్వారా సినిమా కథాంశాన్ని పూర్తిగా వివరించలేమని రాజమౌళి స్పష్టం చేశారు. సినిమా గురించి అప్పటికప్పుడు ఏది అప్‌డేట్ ఇవ్వాలో అదే ఇస్తామని తెలిపారు. దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిగిన అల్లర్ల కారణంగా అక్కడ ప్లాన్ చేసిన షూటింగ్ వాయిదా పడింది. సెప్టెంబర్ రెండో వారంలో సౌత్ ఆఫ్రికాలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ ఆలస్యం కావడంతో, ఈ మధ్య హైదరాబాద్‌లోనే హీరోయిన్‌తో కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ప్రస్తుతం షూటింగ్స్ నిలిచిపోయిన నేపథ్యంలో సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ కోసం బిజీగా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో మునిగి పోయారు రాజమౌళి. ఈ క్రమంలో బాడీ ట్రాన్స్ఫర్మేషన్ మీద మహేష్ ఫోకస్ పెట్టాడు. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, రాజమౌళి స్థాయికి తగ్గట్టుగా భారీ బడ్జెట్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కుతుందని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబుతో పాటు- పృథ్వీ రాజ్ సుకుమారన్ తో పాటు- ప్రియాంక చోప్రా కీలక పాత్రలలో నటిస్తున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656